వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 27, మే 2026 16 పేజీలు



## త్రివేణి సంగమంలో భక్తుల
# జనసంద్రం..!

2లో



మహదేవపూర్, మే 26 ప్రభాతవార్త : సరస్వతి అంత్య పుష్కర వేడుకలు అత్యంత వైభవంగా ఆరవ రోజుకు చేరుకున్నాయి. త్రివేణి సంగమ పవిత్ర గోదావరి నది తీరం భక్తజన సంద్రమైంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమ క్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించారు.

- ఆరవ రోజుకు చేరుకున్న సరస్వతి అంత్య పుష్కరాలు...
- గోదావరి తీరంలో సైకత లింగాలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు...
- శివసత్తుల పూనకాలు, జంగమ దేవరుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం...
- కన్నులపండువగా గోదావరి నది హారతి...
- పరవశించిన పుణ్యక్షేత్రం, గోదావరి నది

## NGT తీర్పుకు విలువ లేదా...?




2లో

## రోడ్డు కీడుస్తున్న.. పరపతి సంఘాలు..



2లో
















# NGT తీర్పుకి విలువ లేదా..?

### ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి.

### నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు ఉన్నా.. డీసిల్టింగ్ ఎలా...?

### డీసిల్టింగ్ రద్దుకై హోరెత్తిన ఆదివాసీ గర్జన.

### వెంకటాపురంలో భారీ రాస్తారోకో.

### ప్రభుత్వంపై ఆదివాసీల ఆగ్రహ జ్వాలలు

### ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా...?

### మహిళా నాయకురాలు వాసం రజిని ధ్వజం

### పరిష్కారం లేకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడికి సిద్ధమన్న ఆదివాసీలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** డీసిల్టింగ్ రద్దు చేయాలి.. గోదావరిని కాపాడాలి.. గిరిజన సొసైటీలను నిర్వీర్యం చేయొద్దు..” అనే నినాదాలతో వెంకటాపురం మండల కేంద్రం మంగళవారం దద్దరిల్లింది. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టవద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు ఉన్న, సీతారామ ప్రాజెక్టు ముంపు పరిధిలో లేని వెంకటాపురం మండలం లో డి సిల్డింగ్ పేరుతో చేపట్టిన ఇసుక అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయాలంటూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వందలాది మంది ఆదివాసీ మహిళలు, రైతులు, మత్స్యకారులు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన కొనసాగడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.

### నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు ఉన్నా.. డీసిల్టింగ్ ఎలా...?

### ప్రభుత్వాన్ని నిలదీసిన కొర్స నర్సింహా మూరి

ఆందోళనకు నాయకత్వం వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులు లేవని స్పష్టంగా పేర్కొంటూ దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ పనులను నిలిపివేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు స్టే అమల్లో ఉండగానే అదే ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గోదావరిలో డీ సిల్టింగ్‌కు అనుమతులు ఇవ్వడం ఏ చట్టం ప్రకారం జరిగిందని అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించారు. ఇది కోర్టు ధిక్కరణ కాదా..?” అని ఘాటుగా ప్రశ్నించారు.ప్రభుత్వం కావాలనే చట్టాలను పక్కనపెట్టి కొంతమంది కాంట్రాక్టర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

### పూడిక తీత కాదు.. గోదావరి గుండె కోత

ఇది సాధారణ పూడిక తీత కాదు.. గోదావరి గుండెను చీల్చే విధ్వంసక చర్య” అంటూ నర్సింహా మూర్తి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గిరిజన ఇసుక సొసైటీలను బలహీనపరిచి, ప్రైవేట్ కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర పూరితంగా డీసిల్టింగ్ విధానం తీసుకొచ్చారని ఆరోపించారు. కోట్లాది క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించేందుకు అనుమతులు ఇవ్వడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాన్ని”బొందల గడ్డ”గా మార్చే ప్రమాదం నెలకొన్నదన్నారు.“సీతారామ ప్రాజెక్ట్‌కు సమాధి కట్టే కుట్ర ఇది” అని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

### సాగు బోర్లు ఎండిపోతాయి.. పంట భూములు నదిలో కలుస్తాయి

డీసిల్టింగ్ వల్ల పర్యావరణ విపత్తు,డీసిల్టింగ్ కారణంగా సంభవించే ప్రమాదాలను నాయకులు వివరించారు.భారీ యంత్రాలతో లోతైన ప్రాంతాల నుంచి ఇసుక తోడేయడం వల్ల గోదావరి అడుగుభాగంలోని బంకమట్టి పొర దెబ్బతింటుందని తెలిపారు.దీనివల్ల సాగుబోర్లు, తాగునీటి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు.నది సహజ ప్రవాహ దిశ మారిపోవడంతో ఒడ్డు కోత పెరిగి పంట భూములు గోదావరిలో కలిసిపోతాయని హెచ్చరించారు. పల్లపు గ్రామాలు వరద ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.“ప్రకృతిని నాశనం చేస్తే భవిష్యత్ తరాలకు మిగిలేది ఎడారి మాత్రమే” అని ఆవేదన వ్యక్తం చేశారు.

### గిరిజనుల జీవితాలపై గొడ్డలిపెట్టుగా మారిన డీసిల్టింగ్

ఒక్క సొసైటీకి అనుమతి.. మిగతావారికి ఉపాధి లేకుండా చేస్తున్న ప్రభుత్వం” పెద్ద తప్పు చేస్తుందని మేధావులు అంటున్నారు. గిరిజన ఇసుక సంఘాల నిర్వీర్యంకి జరుగుతున్న పెద్ద కుతంత్రంగా ఈ డీసెల్టింగ్ అనుమతులు పుట్టుకువచ్చాయన్నారు.ఒక గ్రామంలో నాలుగు గిరిజన ఇసుక సొసైటీలు ఉన్నా కేవలం ఒక్కదానికే అనుమతి ఇస్తూ మిగతా సంఘాలను ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ పాత బకాయిలు చెల్లించకుండా గిరిజన సొసైటీలను ఆర్థికంగా కుంగదీస్తున్నారని విమర్శించారు.“ఇసుక సహకార సంఘాలను నిర్వీర్యం చేసి గిరిజనులను మళ్లీ బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోంది” అని మండిపడ్డారు.

### కర్రేగుట్టలను కరిగిస్తూ.. గోదావరినీ ఖాళీ చేస్తూ..

ఒకవైపు కర్రేగుట్టలను కరిగించే ప్రయత్నాలు.. మరోవైపు గోదావరిలో ఇసుక దోపిడి.. షెడ్యూల్డ్ ప్రాంత సహజ వనరులన్నింటినీ కొల్లగొట్టే కుట్ర జరుగుతోంది” అని నాయకులు ఆరోపించారు. ఆదివాసీల హక్కులను హరించే ప్రయత్నాలు కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.గ్రామ సభ అనుమతి లేకుండా నిర్ణయాలు చెల్లవని చెప్పారు..

### పిసా,1/70 చట్టాల ఉల్లంఘన.

ఈ ప్రాంతం 5వ షెడ్యూల్డ్ ఏరియా పరిధిలోకి వస్తుందని పిసా చట్టం ప్రకారం గ్రామ సభ అనుమతి లేకుండా సహజ వనరులపై ఎలాంటి నిర్ణయం తీసుకోరాదన్నారు.ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంత భూములు, వనరులు గిరిజనులకే చెందుతాయని పేర్కొన్నారు.అయితే గ్రామ సభలను నిర్వహించకుండా, గిరిజనేతర కాంట్రాక్టర్లకు లాభం చేకూరేలా అనుమతులు ఇవ్వడం చట్ట విరుద్ధమని ఘాటుగా ప్రభుత్వ తీరుని విమర్శించారు.

### ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా...?

### మహిళా నాయకురాలు వాసం రజిని ధ్వజం

ఆదివాసి మహిళా నాయకురాలు వాసం రజిని మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. గిరిజన ఇసుక సొసైటీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, ఆదివాసీల హక్కులను కాలరాస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం అని హెచ్చరించారు.

### డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం డీసిల్టింగ్ రద్దు చేయాలని డిమాండ్

ఆందోళన విషయం తెలుసుకున్న డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. నాయకులు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. డీ సిల్టింగ్‌ను పూర్తిగా రద్దు చేయాలని, గిరిజన సొసైటీల పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని, డిఎల్ఎస్సి సమావేశాలు నిర్వహించాలని,5 హెక్టార్ల లోపు రీచ్‌లకు జాయింట్ సర్వే చేపట్టాలనే డిమాండ్లు చేశారు.

### పరిష్కారం లేకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడి.

ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముర్రం రాజేష్, కుంజ మహేష్, నాగరాజు, పద్మ, ముర్రం లక్ష్మి, చిలకమ్మ, పాల్గొన్నారు.



## త్రివేణి సంగమంలో

# భక్తుల జనసంద్రం..!

### ఆరవ రోజుకు చేరుకున్న సరస్వతి అంత్య పుష్కరాలు...

### గోదావరి తీరంలో సైకత లింగాలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు...

### శివసత్తుల పూనకాలు, జంగమ దేవరుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం...

### కన్నులపండువగా గోదావరి నది హారతి...

### పరవశించిన పుణ్యక్షేత్రం, గోదావరి నది

**మహదేవపూర్, మే 26 ప్రభాతవార్త :** సరస్వతి అంత్య పుష్కర వేడుకలు అత్యంత వైభవంగా ఆరవ రోజుకు చేరుకున్నాయి. త్రివేణి సంగమ పవిత్ర గోదావరి నది తీరం భక్తజన సంద్రమైంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమ క్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించారు. పుష్కర స్నానాల అనంతరం భక్తులు గోదావరి తీరంలో ఇసుకతో సైకత లింగాలను ప్రతిష్టించి, ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నదీ తీరమంతా శివనామస్మరణతో మారుమోగింది. ఉత్స వాల్లో భాగంగా క్షేత్రానికి చేరుకున్న శివసత్తుల పూనకాలు, శివతాం డవాలు భక్తులను ఎంతగానో పరవశింపజేశాయి. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల మధ్య శివసత్తులు పూనకాలతో ఊగిపోతుంటే, గోదావరి తల్లి సైతం పులకించిపోయినట్లుగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మరోవైపు, క్షేత్రంలోని జంగమ దేవరుని దర్శించుకునేందుకు భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు. సాయంత్రం వేళ సరస్వతి అంత్య పుష్కరాల వేడుకల్లో ప్రధాన ఘట్టమైన గోదావరి నది హారతి కార్యక్రమం కన్నులపండుగగా సాగింది. అర్చకులు మంత్రోచ్చారణల మధ్య నదీమతల్లికి కర్పూర, కుంభ హారతులను సమర్పించారు. ఈ నయనానందకరమైన దృశ్యాన్ని అటు అధికారులు, ఇటు భక్తజనులు పెద్ద సంఖ్యలో వీక్షించి తరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# రోడ్డు కీడుస్తున్న ..పరపతి సంఘాలు..

### ప్రజల అవసరాల కోసం ఏర్పడిన పరపతి సంఘాలు

### పరపతి పెంచడానికి కాకుండా రోడ్డున పడేస్తున్నాయి

### వరంగల్ తూర్పులో బోర్డు తిప్పడానికి సిద్ధంగా కొన్ని సంఘాలు

### కమిటీ సభ్యులకు సొంత ఖర్చులకే పరిమితమైన సంఘాలు

### ప్రశ్నించిన సభ్యులపై అధికారిక బెదిరింపులు

### న్యాయం కోసం రోడ్డెక్కుతున్న సామాన్య ప్రజానీకం

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** ఆర్థికంగా సామాజికంగా భాలోపేతం కావడానికి సామాన్య ప్రజలు సామూహికంగా ఏర్పాటు చేసుకొని నడిపించు కుంటున్న పరపతి సంఘాలు దొంగలపాలు అవుతున్నాయి. కమిటీ సభ్యులే పరపతి సంఘాల డబ్బులు దుర్వినియోగానికి పాల్పడి సంఘాలను దివాలా తీస్తున్నారు. నిజాయితీగా సంఘం డబ్బులు చెల్లిస్తున్న సామాన్య ప్రజలను రోడ్డుకీడుస్తున్నారు. అవసరాలకు ఉప యోగ పడుతున్న పరపతి సంఘాలు కొందరు సభ్యులకు కల్ప వృక్షంలా మారుతున్నాయి. ఇష్టరాజ్యాంగ డబ్బులు వాడుకుని ప్రశ్నించిన సభ్యులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. చెల్లించిన డబ్బులు తిరిగి వస్తాయా లేదో అని సభ్యత్వం కలిగిన సభ్యులు ఆందోళనకు గురౌతున్నారు. సంఘ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేసినా పలితం లేకుండా పోతుంది. సంఘ డైరెక్టర్ల ఇంటి ముందుకెళ్ళి నిలదీసినా పట్టించు కోవడం లేదు. పరపతి సంఘాలు ఎప్పుడు మూత పడతాయోనని సామాన్య సభ్యులు ఆందోళన చెందుతు న్నారు. ముఖ్యంగా అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని ఏకశిలా, ఓం శాంతి, రుద్రమదేవి, మున్నూరు కాపు సంఘం రేణుక దేవి పరపతి, మంజునాధ, ఇలా కొన్ని సంఘాలు ఇప్పటికే సభ్యులను మోసం చేశాయన్న ప్రచారం జరుగుతుంది. ఈ మధ్యకాలంలో సంఘాలకు సంబంధించి డైరెక్టర్లు కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొని పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల సొమ్ముతో నడుస్తున్న పరపతి సంఘాలపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడమే సంఘాలు దివాలా తీయడానికి కారణం అంటున్నారు. చాలా మేరకు పరపతి సంఘాల్లో రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు తాజా మాజీ రౌడీషీటర్లు డైరెక్టర్లుగా కమిటీ సభ్యులుగా కొనసాగడం వలన సామాన్యులు ప్రశ్నించ లేకపోవడం ఒక కారణమని చెబుతున్నారు. సామాన్యులకు ఆర్థిక భారాన్ని తగ్గించే పరపతి సంఘాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు సంఘాలపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని ప్రజా సంఘాలు సామాజికవేత్తలు మేధావి వర్గం కోరుకుంటున్నారు.



# అర్హులందరికీ పెన్షన్లు అందించాలి

## -సిపిఐ మండల కార్యదర్శి సాంబయ్య

నల్లబెల్లి, మే 26,ప్రభాతవార్త

అర్హులైన వారందరికీ పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లతోపాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఆ పార్టీ గ్రామ కార్యదర్శి కనకం సాల్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయితున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు పూర్తి అమలకు ప్రయత్నించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను



అమలుపరిచి అరువులకు పెన్షన్లతో పాటు ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా అందజేయాలని వారి డిమాండ్ చేశారు.అనంతరం మండల నాయకులు పరికి కోర్నెల్,మామిండ్ల పెద ఐలయ్య,కనకం సాల్మన్, తిరుకోల శ్రీకాంత్‌లు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలతో పాటు ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000,ఆటో కార్మికులకు 12,000 నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి,రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి కోసం రుణాలు ఇంటి స్థలాలు లేని వారికి ఇల్లు స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని వారు దుయ్యబట్టారు.వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్‌తో పాటు వితంతువులకు వృద్ధులకు 4000 పెన్షన్లు పెంచి అందిస్తామని చెప్పి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన పింఛన్లు తప్ప కొంత పింఛన్ల తో పాటు పెంచుతామన్న పెన్షన్లు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సైతం దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇప్పటివరకు అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.దీనికోసం ముఖ్యమంత్రికి వినతి పత్రం పంపే విధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసి అనంతరం స్థానిక అర్హులైన ప్రజలు దరఖాస్తులు చేసుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సరిత, శ్రీలత,జ్యోతి, శారద,శోభ, అమూల్య, మానస,శ్రావణ్,అఖిల, కట్టయ్య, లక్ష్మయ్య,అనంతలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్టు పంపిణి

దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీలకు మజ్జిగ ప్యాకెట్టు సర్పంచ్ బూర రాధిక హేమ్‌చందర్‌గౌడ్ మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రతరంగా ఉండటంతో ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా అస్వస్థతకు గురికాకుండా ఉండాలని మజ్జిగ ప్యాకెట్టు ఉపాధి కూలీలకు అందజేస్తున్నామన్నారు. ఉపాధిహామి పథకం చెరువు మొండికుంట చెరువు వద్ద పనులు జరుగుతున్నాయన్నారు. వడదెబ్బ తగలకుండా కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనికి వచ్చే కూలీలు తలకు తలపాగా కట్టుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి దేవేందర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

**-తిమ్మంపేట గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి....**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఉపాధిహామి పథకం కూలీలకు స్థానిక సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రతరం ఉండటంతో కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నామన్నారు. కూలీలు ఇబ్బందులు పడకుండా అస్వస్థతకు గురికాకుండా మజ్జి అందజేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు నివారించి ఉపాధిహామిలో కూలీలుగా పనులు చేయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బిసీ ఏ గ్రూప్‌లో ఇతర కులాలను కలపొద్దు

నర్సంపేట,మే 26,ప్రభాతవార్త

బిసీ ఏ గ్రూప్‌లో ఇతర కులాలను కలపొద్దు అని రజక కుల ప్రతినిధి ఐలోని శ్రీనివాస్ అన్నారు.మంగళవారం బిసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆచార్య డిగ్రీ కళాశాలలో కులాల ప్రతినిధులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బిసి ఏ గ్రూప్‌లోని ఇతర కులాలను కలపడానికి ప్రయత్నిస్తున్న విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధి సంతపూరి రవి మాట్లాడుతూ బిసీ ఏ గ్రూప్‌లోని కులాలకు న్యాయం చేయకుండా ఇతర




కులాలు చేస్తున్న ప్రయత్నాలను మా సంఘం వ్యతిరేకిస్తున్నదని అన్నారు.గంగపుత్ర సంఘ ప్రతినిధి జీజుల సాగర్ మాట్లాడుతూ బిసి జనాభాలో ఎక్కువ శాతం ఉన్న ముదిరాజులను 7శాతం ఉన్నటువంటి బిసి ఏ కులాల్లో వీరిని ఏవిధంగా కలుపుతారని ప్రశ్నించారు.ప్రభుత్వం తక్షణమే విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని లేకుంటే బిసి ఏ లో ఉన్న 57కులాలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు.మేధర కుల అధ్యక్షులు షేర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంచార జాతులు,బిక్ష జాతులు కలిగిన గ్రూప్‌లో ఆర్థికంగా అభివృద్ధి చెందిన మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఉన్నటువంటి ముదిరాజ్ కులస్తులను బిసి ఏ గ్రూప్‌లో విలీనం చేసే ప్రక్రియను తీవ్రంగా ఖండించారు. తడిగొప్పుల మల్లేశం ,సాంబరాజు మల్లేశంలు మాట్లాడుతూ బీసీ ఏ గ్రూపులో ముదిరాజుల విలీన ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల ప్రతినిధులు తడిగొప్పుల రవి, రవికాంత్,కాపరబోయిన రమేష్, శ్రవణ్,శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

### బాల్య వివాహా నిర్మూలన కార్యక్రమం

తరిగొప్పుల,మే 26, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో మహిళ విభాగానికి సంబంధించిన బాల్యవివాహాల రహిత నిర్మూలన కార్యక్రమంపై మండల కేంద్రంలో పాటు, పోతారాం, అంకుశపురం గ్రామాలలో మంగళవారం అధికారులు గోడ పత్రికను ఆవిష్కరించారు. గామపంచాయతీ ఆవరణలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడానికి అంగన్వాడి టీచర్లు సర్వే ఆధారంగా వారి పరిధిలో ఉన్న బాల్య వివాహాలను గుర్తించి సంబంధిత స్థానిక పోలీసులకు, చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులు బాల్యవివాహాల వల్ల ఆడ పిల్లలకు జరిగే అనర్థాల గురించి వివరించారు.ఎం పి డి ఒ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు విరుద్ధంగా బాల్య వివాహాలు జరిపితే దానికి కారణమైన ప్రతీ ఒక్కరికి కఠిన శిక్ష ఉంటుందని, దీనిని మనం ఆచరణ లో పెట్టాలని సూచించారు. బాల్యవివాహాలు నిర్మూలించుటకు దానికి సంబంధిత అధికారులు, గ్రామపెద్దలు, విద్యావంతులు , ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ జానకి,ఎంపీఓ కృష్ణకుమారి, డిస్టిక్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ రంజిత్,వార్డ్ మెంబర్లు, ఏ ఎన్ ఎం వసంత,కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, వివోలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్పర్సన్



నర్సంపేట,మే 26,ప్రభాతవార్త

మృతుడి కుటుంబాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పరామర్శించారు.మంగళవారం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ మామ ద్వారక పేట వాస్తవ్యులు క్రి.శే గుండం రాజేందర్ అనారోగ్య కారణంగా మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకొని అనంతరం వారి కుటుంబ సభ్యులను నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధం నరేంద్ గుప్తా,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,భూక్యా మాత్రు రాథోడ్,ఎలకంటి విజయ్,పొన్నాల మనిషా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### వడదెబ్బ తగిలి ఇరువురు మృతి

ప్రభాతవార్త ఏటూరునాగారం, మే 26:





అధిక ఉష్ణోగ్రతల నేపధ్యంలో వడదెబ్బతో ఇరువురు మృతి చెందిన సంఘటనలు ఏటూర్ నాగారం మండల కేంద్రంలో చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే ఏటూరునాగారంలో వెంకన్న అనే టైలర్ కొద్ది రోజుల క్రితం తన స్వగ్రామమైన రాజపేట వెళ్లిన సమయంలో తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి అపస్మారక స్థితికి చేరుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వెంకన్న మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. మృతుడు వెంకన్నకు ఇద్దరు చిన్నపిల్లలు కుమారులు ఉన్నారు దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మండల కేంద్రంలోని ఒడవాడకు చెందిన కర్ల నర్సయ్య అనే వృద్ధ రైతు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వేసవి తాపానికి తట్టుకోలేక శ్వాసకోశ ఇబ్బందులకు గురికాగా వెంటనే కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ప్రస్తుతం మండలంలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

### వడ దెబ్బతో వ్యక్తి మృతి

### మండలంలో 10మందికి పైగా మృతి.

మంగపేట మే26, ప్రభాతవార్త.

మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన వాసం లక్ష్మీనరసు(60) రోజు లాగే అతను కూలి పనికి వెళ్లగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తట్టుకోలేక కుప్పకూలిపోవడం జరిగింది. అతని కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక వైద్యుని దగ్గర తీసుకొని వెళ్లగా వడదెబ్బ తగలడంతో సోమ్మాసిల్లి పడి చనిపోవడం జరిగిందని లక్ష్మీ నర్సు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం నిరు పేద కుటుంబాన్ని ఆదు కోవాలని కోరుతున్నారు.




## పంట అవశేషాలను కాల్చొద్దు

**వ్యవసాయ శాఖ అధికారుల హెచ్చరిక**

**భూసారం దెబ్బతింటే దిగుబడులు తగ్గుతాయి**

**ప్రత్యామ్నాయాలపై రైతులు దృష్టి పెట్టాలి**

మహాముత్తారం, మే 26, ప్రభాతవార్త



మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం పంట కోతలు పూర్తయిన నేపథ్యంలో.. పొలాల్లో మిగిలిపోయిన వరి కొయ్యలు, పత్తి కట్టెలు, మిరప కట్టెలు వంటి పంట అవశేషాలను ఎట్టిపరిస్థితుల్లోనూ తగులబెట్టవద్దని కోరారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయనీ, దీనివల్ల భూమి తన సహజ సారాన్ని కోల్పోతుందన్నారు. నేల సారం దెబ్బతినడం వల్ల తదుపరి వేసే పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందన్నారు. రైతులకు పెట్టుబడి భారం పెరుగుతుందని తెలిపారు. అవశేషాల దహనం వల్ల వచ్చే పొగతో వాయు కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల అవి పక్కన ఉన్న చేలకు లేదా ఇళ్లకు వ్యాపించి భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాలను కాల్చడానికి బదులుగా, వాటిని రోటవేటర్ లేదా ఇతర యంత్రాల సహాయంతో నేలలోనే కలియదున్నాలని అధికారులు సూచించారు. ఇలా చేయడం వల్ల ఆ అవశేషాలు కుళ్లిపోయి భూమికి మంచి సేంద్రీయ ఎరువుగా మారుతాయన్నారు. ఫలితంగా భూసారం పెరిగి, రాబోయే రోజుల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మహాముత్తారం మండల వ్యవసాయ అధికారి గడ్డం అనూష, ఉప వ్యవసాయ అధికారి శివ కుమార్ తదితరులు పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు.

## మంత్రిని కలిసిన సర్పంచ్ బండి స్వామి

**తాడిచర్ల అభివృద్ధి కోసం వినతి**

మల్హర్ రావు, మే 26, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బండి స్వామి మంగళవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తాడిచర్ల ఉపరితల బొగ్గు గనుల పరిధిలోని డేంజర్ జోన్ సమస్యను త్వరితగతన పరిష్కరించాలని మరియు తాడిచర్ల గ్రామ అంతర్గత రహదారుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. సర్పంచ్ వినతి పై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి నిధుల మంజూరు కోసం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి నరసింహారావు, వార్డు సభ్యులు పమిడి నిరంజన్ రావు కాంగ్రెస్ నాయకులు పేరాల మురళీధర్ రావు, పడదల రవీందర్రావు, బోగెల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్‌ను పెళ్లితో అడ్డుకోవద్దు

**బాల్య వివాహాలు చట్ట విరుద్ధం**

**జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్**

**పిల్లల శారీరక,**

**మానసిక ఎదుగుదలకు**

**పౌష్టికాహారం ముఖ్యం**

**మహాదేవపూర్ సిడిపిఓ రాధిక**

**కాళేశ్వరంలో బాల్య వివాహం**

**- బతుకు ఆగంపై అవగాహన**

మహాదేవపూర్, మే 26, ప్రభాతవార్త

మహిళా శిశు సంక్షేమ వారి ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహం - బతుకు ఆగంపై అవగాహన కార్యక్రమం నిర్వహణ చేశారు. మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో బాల్య వివాహం - బతుకు ఆగం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయశంకర్



భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ , సీడీపీఓ రాధిక, డీఎస్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ... బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, బాల్యవివాహ నిరోధక చట్టం2006 ప్రకారం బాల్యవివాహాలు నిర్వహించిన వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి భవిష్యత్తును పెళ్లిళ్లతో అడ్డుకోవద్దని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సీడీపీఓ రాధిక మాట్లాడుతూ...పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న కిషోర్ బాలికల చిక్కిపట్టీలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. బాలికల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతూ భయం, ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలు కలుగుతాయని పేర్కొన్నారు. చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు రావడం వల్ల బాల్యం కోల్పోతారని, గృహహింస మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. బాల్యవివాహాల కారణంగా పేదరికం తరతరాలకు కొనసాగుతుందని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల పిల్లలు తమ హక్కులను కోల్పోతారని తెలిపారు. సమాజ అభివృద్ధికి కూడా ఇది ఆటంకంగా మారుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ , సీడీపీఓ రాధిక, డీఎస్పీ సూర్యనారాయణ , సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి , భరోసా ఎస్సై స్వప్నకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్పందన, రమాదేవి, కాళేశ్వరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, చైల్డ్ హెల్ప్ లైన్ సాయిరాం, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, ఏ. జ్యోతి, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు రైతు గోస బీజేపీ భరోసా యాత్రను విజయవంతం చేయండి

**బీజేపీ మండల అధ్యక్షుడు పాగె**

**రంజిత్ కుమార్ పిలుపు**

**కాటారం మార్కెట్ యార్డ్,**

**కొత్తపల్లి ఐకేపీ కేంద్రాల సందర్శన**

**వడ్ల కొనుగోలు జాప్యం, తరుగు**

**పేరుతో కోతలపై బీజేపీ ఎంపీలు,**

**ఎమ్మెల్యేల బృందం పోరు**

కాటారం, మే 26, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా నేడు (బుధవారం) నిర్వహించబోయే రైతు గోస బీజేపీ భరోసా బస్సు యాత్ర కార్యక్రమాన్ని రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వడ్ల కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోందని మండిపడ్డారు. ఐకేపీ కేంద్రాల్లో కొనుగోలు చేసిన వడ్లకు తరుగు పేరుతో క్వింటాలుకు కిలోల కొద్దీ కటింగ్ చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లను వెంటనే వేగవంతం చేయాలని, ఎలాంటి కటింగ్ లేకుండా రైతుల నుంచి పూర్తి స్థాయిలో వడ్లను సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉదయం రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేల ఉన్నత స్థాయి బృందం నేడు ఉదయం 9:00 గంటలకు ప్రత్యేక బస్సు యాత్ర ద్వారా కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చేరుకోనుంది. అక్కడ ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పరిశీలిస్తారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. కొత్తపల్లి ఐకేపీ కేంద్రం సందర్శన అనంతరం బీజేపీ ప్రజాప్రతినిధుల బృందం కాటారం శివారులో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చేరుకుంటుంది. అక్కడ నిల్వ ఉంచిన ధాన్యం, మౌలిక వసతుల కొరతపై అధికారులను నిలదీయనున్నారు. రైతాంగ సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని రంజిత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల పరిధిలోని రైతులు, బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## న్యూ టాలెంట్ అకాడమీ చిన్నారుల అద్భుత ప్రతిభ

**రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల్లో న్యూ టాలెంట్ అకాడమీ చిన్నారుల అద్భుత ప్రతిభ...**

**ద్వితీయ బహుమతులు అందుకున్న రంజిత్, నాగ శ్రీనిధి, అన్విక..**

**బహుమతులు ప్రదానం చేసిన జానీ మాస్టర్ సతీమణి సుమల**

కాటారం, మే 26, ప్రభాతవార్త

హన్మకొండ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల్లో స్థానిక న్యూ టాలెంట్ డ్యాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు తమ అద్భుత నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకుని ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. ప్రముఖ ఫిల్మ్ కొరియోగ్రాఫర్ మాస్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రశాంత్ డ్యాన్స్ అకాడమీ హన్మకొండలో ఈ ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి డ్యాన్స్ కాంపిటీషన్‌ను ఘనంగా నిర్వహించింది. తెలంగాణ నలుమూలల నుండి వందలాది మంది నృత్య కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో న్యూ టాలెంట్ అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో జూనియర్ విభాగం వెస్ట్రన్ డ్యాన్స్ కేటగిరీలో శనిగరపు రంజిత్ తనదైన శైలిలో స్టెప్పులేసి ద్వితీయ బహుమతి సాధించాడు. అలాగే జూనియర్ విభాగం ఫోక్ డ్యాన్స్ డ్యూయట్ రౌండ్‌లో రామిల్ల నాగ శ్రీనిధి, అన్విక జోడి తమ జానపద నృత్యంతో ప్రేక్షకులను, న్యాయ నిర్ణేతలను మంత్రముగ్ధులను చేసి సెకండ్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సతీమణి సుమలత విచ్చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన శనిగరపు రంజిత్, రామిల్ల నాగ శ్రీనిధి, అన్వికలకు ఆమె చేతుల మీదుగా బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ.. చిన్న వయసులోనే పిల్లలు ఇంతటి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని, భవిష్యత్తులో వీరు మరిన్ని గొప్ప శిఖరాలను




అ ది. ంో ఏ ా ం చా ల ని ఆకాంక్షి ంచారు. విజేతల ఎంపిక అనంతరం న్యూ టాలెంట్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ మాస్టర్ రామిల్ల రాకేష్ మాట్లాడుతూ.. ఇంతటి భారీ రాష్ట్ర స్థాయి డ్యాన్స్ కాంపిటీషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రశాంత్ మాస్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, చిన్నారులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేసిన సుమలతకి ధన్యవాదాలు తెలియజేశారు. తమ అకాడమీ పిల్లల కష్టానికి, ప్రతిభకు ఈ గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డ్యాన్స్ అకాడమీ ప్రతినిధులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

# మహిళలు దైనందన జీవితంలో ఆర్ధికంగా ఏదగాలి

**తెలంగాణలో 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**- ఏమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

సంగెం ప్రభాతవార్త:

మహిళలు తమ దైనందన జీవితంలో ఆర్ధికంగా ఏదగాలని పరకల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పూరమహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన మహిళ శక్తి వారోత్సవాల్లో భాగంగా సంగెం మండల పరిధిలో కాపుల కనపర్తి, ఆశలపల్లి, కట్రపల్లి,



వెంకటాపురం, తీగరాజుపల్లి, సోమ్లతండా, పెద్దతండా గ్రామల్లో నిర్మించనున్న మహిళ సమాఖ్యా భవనలను వర్చువల్‌గా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన గావించారు. అంతకుముందు గుంటూరి పల్లిలో అంగన్వాడీ భవనాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శరదతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆశల పల్లి గ్రామంలో ప్రేమ్ స్వరూప్ మినిస్టినీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మండల పరిధిలోని 17వ డివిజన్‌లో సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశలలో ఏమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు తమ దైనందన జీవితంలో పురుషులతో సమానంగా



స్వయంకృషితో ఆర్ధికంగా ఎదిగానప్పుడే సమాజనకి మహిళ శక్తి అంటే ఏమిటో బుడిపరుస్తాయని అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధలుగా అండగా ఉంటూ వారి ఆర్ధిక సాధికరిత స్వలంభన కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం, మహిళల అభ్యునత కోసం, ప్రజల సంక్షేమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వానిరి ఏనలేని ప్రాధన్యత ఇస్తుందని అన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం దృడ సంకల్పంతో ముందుకు వెళ్త అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. భారతదేశం ఆర్ధిక అభివృద్ధి చేందుతున్న దేశామని, దేశంల్లో అన్ని



రాష్ట్రాలు అభివృద్ధి సాధించాలంటే మహిళల ద్వారానే సాధ్యపడుతుందని, రాష్ట్రంలో మహిళ సంఘాలను ఆర్ధికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళ సంఘాలకు 5 లక్షల నుండి పది లక్షల వరకు బ్యాంకు బుణలు పెంచిందని, వీటికి వడ్డీ ప్రభుత్వమే బరిస్తుందని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకులు, సోలర్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లు, రైస్ మిల్లులు, మహిళ శక్తి సూపర్ బజార్‌లు, మహిళ ఉత్పతుల మార్కెటింగ్, ఆధునిక వసతులతో మహిళ భవనలు సంగెం మండల మహిళ సమాఖ్య సంఘాలకు బస్సు కోనుగోలు ద్వారా నెలకు 60వేలు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. మహిళలు కుట్టు శిక్షణ పొందిన మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఉపాధి అవకాశలు కల్పిస్తామని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు విద్యాభివృద్ధి గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో



కీలకమని, పిల్లలకు పౌష్టిక ఆహారం, ఆధునికి, ఆరోగ్య సేవలు అందించే సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయం సాధించాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇండ్ల రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహారి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు చోల్లేటి మధవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, స్థానిక సర్పంచులు కరాజుగుత్త గోపాల్, బానోత్ మోహన్ నాయక్, బాషిపాక సాదయ్య ఆయా గ్రామాల్ల సర్పంచ్‌లు, మండల నాయకులు, మహిళ సంఘాల నాయకురాలు, కార్యకర్తలు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన కమిషనర్

మహాదేవపూర్, మే 26, ప్రభాతవార్త

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంగళవారం పవిత్ర త్రివేణి సంగమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆలయ అధికారులు కమిషనర్ కు పూర్ణ కుంభ స్వాగతం పలికి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకం మరియు పార్వతి దేవి ఆలయంలో అర్చనల అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుష్కరాల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, రోజు రోజుకు భక్తుల [illegible] పెరుగుతున్న దృష్ట్యా స్వామి [illegible] జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్న దృష్ట్యా పరిశుభ్రత, భద్రత, తాగునీరు మరియు ఇతర మోలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎడిసి ఎం కృష్ణవేణి, ఆర్ జేసీ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ ఆర్ సునీత, ఆలయ ఈవో ఎస్ మహేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ..

మల్హార్ రావు, మే 26, ప్రభాతవా



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఎండ తీవ్రత అధికంగా పెరిగి భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి కనుక పని ప్రదేశంలో కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెన్నబోయిన సుగుణ మరియు లావుడ్య రవీందర్ పాల్గొన్నారు.

# లలితక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

మల్హార్ రావు, మే 26, ప్రభాతవా

మండలంలోని కొయ్యూరు గ్రామంలో కుల ప్రజా సంఘాల మండల కన్వీనర్ దేవి భూమయ్య ఆధ్వర్యంలో బెల్లి లలిత 27వ వర్ధంతి చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. కుల ప్రజా సంఘాల జిల్లా చైర్మన్ పీక కిరణ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన పాట మాటతో సబ్బండ వర్గాలను, కులాలను, చైతన్యం చేస్తూ తెలంగాణ పల్లెల్లో ఉద్యమ జ్వాలను రగిలించిన తెలంగాణ ఆడబిడ్డ బెల్లి లలితక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని కిరణ్ అన్నారు ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగామ జనార్ధన్. కుల ప్రజా సంఘాల జిల్లా కో కన్వీనర్ అయితే బాపు. మండల్ కో కన్వీనర్ గడ్డం లచ్చన్న. బోయిని రాజన్న. యాదండ్ల గట్టయ్య. వేల్పుల నారాయణ. యాట్ల శంకర్. సదానందం. తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు బీరెల్లి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన తోటి మిత్రులు



వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

విధి నిర్వహణలో గుండెపోటుతో పాటు వడదెబ్బ తాకడంతో మృతి చెందిన మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన బీరెల్లి శంకర్ కుటుంబాన్ని తోటి మిత్రులు మంగళవారం పరామర్శించి నివాళులు అర్పించారు. బండారుపల్లి లో 1991 92 లో పదవ తరగతి పూర్తి చేసిన బీరెల్లి శంకర్ , వృత్తిరీత్యా టిజిఆర్టిసిలో కండక్టర్ గా ఉద్యోగం చేస్తున్నాడు.. బండారుపల్లిలో కలిసి చదువుకున్న తోటి మిత్రులు మంగళవారం కుటుంబ సభ్యులను ఓదార్చి, బ్రోసా (బండారుపల్లి ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్) అంటే ఒక భరోసా అని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు: కొమ్ము కేశవ రావు, ఆక రవి, గంధం లక్ష్మయ్య, డి రవి చందర్ రెడ్డి, కోడిపల్లి ప్రశాంత్ బొమ్మినేని రవీందర్, పెండ్యాల వేణు ప్రసాద్, కందిక అంజయ్య, ఆడెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతులు పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చవద్దు. భూమికి నష్టం, మనుషులకు అనారోగ్యం.

మంగపేట మే26, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని వ్యవసాయం చేసే రైతులకు మంగపేట మండల వ్యవసాయ అధికారి మంగళవారం పలు సూచనలు చేశారు. మనకు ప్రతి సంవత్సరం వరి పంట కోసిన తరువాత రైతులు మిగిలిపోయిన పంట అవశేషాలు వరి కొయ్యలు తగలపెడుతున్నారు. ఇలా నిప్పు అంటించడం వల్ల భూమికి, మనుషులకు ఇబ్బంది కరంగా మారుతుందని, వాతావరణం వేడెక్కి కాలుష్యంతో పాటు భూమిలో ఉన్న సేంద్రీయ కార్బన్ కూడా పోతుందని కాబట్టి రైతు పంట కోసిన తర్వాత నీళ్ళు పెట్టి కొయ్యలు మురిగిన తర్వాత సూపర్ ఫాస్ఫేట్ చల్లుకుంటే అదే మళ్ళీ మీ భూమికి ఎరువుగా అందుతుందని కాబట్టి రైతు ఇట్టి విషయాన్ని గమనించి వరి కొయ్యలు కాల్చకుండా దాన్ని ఎరువుగా మలచుకొని వాతావరణ కాలుష్యం తగ్గించవలసిన అవసరం ఉన్నదని రైతులకు ఏ ఓ సూచించారు.

# మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు



మల్హార్ రావు, మే 26, ప్రభాతవా

మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మిమల్లు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ బండారి నర్సిం్నగ, పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాలరావు మంగళవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా దహన సంస్కారాల నిమిత్తం 7500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆపద సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, మాజీ సర్పంచ్ రాజునాయక్, వార్డు సభ్యులు బియ్యని రాజమోళి, కందుగుల సమ్మక్క ,పింగళి వంశీ, తాటికొండ కేశవచారి, బియ్యని కుమార్ ,బొడ్డు మల్లేష్, గై నరేష్, అడ్డూరి శివ ,మందపల్లి అంజి తదితరులు పాల్గొనడం జరిగింది

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా**

**సమగ్ర కార్యాచరణ**

**రూ.1000 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధం.**

**దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 26:** రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత ఘనంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం మెగా విశ్రాంతి భవనంలో గోదావరి పరివాహక ప్రాంతాలకు చెందిన జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం సుమారు రూ.1000 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సరస్వతి పుష్కరాల సంద ర్భంగా ఎదురైన లోటుపాట్లను విశ్లేషించి, వాటిని గోదావరి పుష్కరాల్లో పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు.పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, భద్రత, వీఐపీ-వీవీఐపీ పర్యటనల నిర్వహణ వంటి అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, అత్యవసర సహాయక బృందాల ఏర్పాటు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సరస్వతి పుష్కరాల అనుభవాలపై ప్రజెంటేషన్. అంతకు ముందు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలు, చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు బుజంగరావు, వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం ఆర్డీవో రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌డీఓ వెంకటేష్ సేవలకు ఘన సత్కారం

**మేడారం జాతర విజయవంతంలో కీలక పాత్ర.**

**కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 26:** ములుగు జిల్లా అభివృద్ధిలో ఆర్‌డీఓ వెంకటేష్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహ దేవరావు అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆర్‌డీఓ వెంకటేష్‌కు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం మహాజాతర విజయవంతంలో వెంకటేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ సమర్థవంతమైన పరిపాలన అందించారని తెలిపారు.అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో వెంకటేష్ క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు.అనంతరం ఆర్‌డీఓ వెంకటేష్‌ను అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

# రత్నాకర్ కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు



**మంగపేట మే26, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో అంబేద్కర్ సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు దామేళ్ల రత్నాకర్ తల్లి ఇటీవల మరణించడం జరిగింది. 5వ రోజు సందర్భంగా కమలాపురం లోని వారి కుటుంబాన్ని పరామర్శించి తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారి తల్లి చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య,పల్లె శోభన్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, కమలాపురం గ్రామం అధ్యక్షులు దాసరి బుజ్జి మరియు మంగపేట మండల నాయకులు బాసారి కాని నాగార్జున,భానుచందర్ గోమాసు లక్ష్మి నారాయణ తదితరులు హాజరయ్యారు.

# రామప్పను సందర్శించిన ఐఐఎం విద్యార్థులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం పాలంపేట గ్రామంలోని రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయంను మేఘాలయ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు దర్శించుకున్నారు. మంగళవారం మేఘాలయ రాష్ట్రంలోని షిల్లాంగ్ కు చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ చదువుతున్న 49 మంది విద్యార్థులు రామప్ప దేవాలయం ను దర్శించుకొని పూజలు గావించారు. వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందచేశారు . తదుపరి దేవాలయ విశిష్టతను గైడ్ తాడబోయిన వెంకటేష్ వివరించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, శ్రీనివాస్ సంబంధిత సిబ్బంది ఉన్నారు






# రీల్స్ పోటీకి ఆహ్వానం

**ములుగు పర్యాటక వైభవంపై 4కే రీల్స్ రూపొందించండి.**

**మే 30లోగా ఎంట్రీలు పంపండి.**

**కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 26:** ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు నిర్వహిస్తున్న "ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్"లో ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, కంటెంట్ క్రియేటర్లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు.రామప్ప దేవాలయం, మేడారం జాతర, లక్నవరం ఉయ్యాల వంతెన, బొగత జలపాతం, ఆదివాసీ సంస్కృతి, ప్రకృతి అందాలపై 4కే నాణ్యతతో రీల్స్ రూపొందించి మే 30 సాయంత్రం 5 గంటలలోగా పంపాలని సూచించారు. విజేతలకు ప్రథమ బహుమతి 21వేలు, ద్వితీయ బహుమతి 15వేలు, తృతీయ బహుమతి 10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ రీల్స్‌ను జిల్లా అధికారిక సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక సదస్సు

**ములుగును బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**

**జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 26:** ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో బాల్య వివాహ నిరోధక చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత తెలిపారు. ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులకు ఈ సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక, ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువులు ,జీలుగులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం,మరియు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం లక్ష్మీదేవ్‌పేట్ లో పచ్చిరొట్ట ఎరువుల 202627 సంవత్సర కాలానికి సబ్సిడీ పై జిలుగులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శైలజ తెలిపారు. పచ్చి రొట్ట విత్తనాలు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు వెంకటాపూర్ లో 334 బస్తాలు,ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం లక్ష్మీదేవపేటలో 267 బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.30 కేజీల బస్తాలు 2.5 ఎకరం భూమికి సరిపోతుందన్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డుజిరాక్స్,మొబైల్ నంబర్ తో సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారి కి ఇచ్చి, జీలుగు విత్తనాలు తీసుకోవాలని సూచించారు. వీటి ధరలు 30 కేజీల బస్తా మొత్తం ధర రూ. 4905 కాగా ఇందులో సబ్సిడీ రూ.2452 రైతు చెల్లించవలసిన మొత్తం ధర రూ.2452.50 ఉంటుందని ఈ సబ్సిడీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పచ్చిరొట్ట ఎరువు ద్వారా భూమిలో సేంద్రీయ కర్బనం పెరిగి, నేల గుల్ల బారుతుందని.దీనివల్ల గాలి,నీరు,పంటవేర్లకు సులభంగా అందుతాయన్నారు. నీటి నిల్వ సామర్థం పెరిగి, అధిక దిగుబడి వస్తుందని ఏవో తెలిపారు..

# గోదావరి వరద తాకిడి నుండి భూములకు రక్షణ కల్పించాలి

**వేలాది ఎకరాల భూములు గోదావరిలో కలిసిపోతున్న ప్రభుత్వానికి పట్టింపేది**

**రక్షణ కల్పించే వరకు ఉద్యమిస్తాం**

**వచ్చే నెలలో పాద యాత్రాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం**

**గోదావరి ముంపు బాధితులను ఆదుకోవాలి**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు**



**ప్రభాతవార్త ఏటూరునాగారం మే 26:** గోదావరి వరద తాకిడి నుండి భూములను పరిరక్షించాలని, ఏటూర్ నాగారం పరిసర ప్రాంతాల వేలాది ఎకరాల వ్యవసాయ భూములు ప్రతి సంవత్సరం సంభవించే వరదల్లో గోదావరిలో కలిసిపోతున్న ప్రభుత్వానికి పట్టింపేదని, వెంటనే ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారం చేపట్టాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు (లక్ష్మణ్ బాబు ) అన్నారు. మండల కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట నుంచి రామన్నగూడెం వరకు ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూములు గోదావరి నీటి గర్భంలో కలిసిపోతున్నాయని, . ప్రతి వర్షాకాలంలో నీటి వరద వల్ల వేలాది మంది రైతులు వ్యవసాయాన్ని కోల్పోవడంతోపాటు వారి విలువైన భూములు నీటిలో కలిసిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . గోదావరి వరదకు ప్రతి ఏటా వ్యవసాయ భూములు కోతకు గురై వ్యవసాయ బోర్లు సైతం కాలగర్భంలో కలిసిపోవడం బాదాకర మైన విషయమని అన్నారు. గోదావరి నది ప్రహావానికి కోతకు గురై ఒర్లిపోతున్న వ్యవసాయ భూముల రక్షణ కోసం ముళ్ల కట్ట నుంచి రామన్నగూడెం వరకు త్వరలో పాద యాత్ర చేపడుతామని లక్ష్మీనర్సింహరావు అన్నారు. భూముల రక్షణ కోసం కాంక్రీట్ వాల్ నిర్మించాలని రైతులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఏటూరునాగారం నుంచి హైదరాబాద్ వరకు కూడా పాదయాత్ర చేసేందుకు వెనుకాడబోమన్నారు. జూన్ మాసంలో అనేక ఉద్యమాలకు కార్యచరణ చేపడుతా మనీ ఈ సందర్భంగా ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరదకు కోల్పోత్తున్న భూములకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డగా వారి పరిస్థితిని అర్థం చేసుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింద ని అన్నారు , వేలాది ఎకరాలు భూమి గోదావరిలో కలిసిపోతున్నా ఇరిగేషన్‌శాఖ, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అసవరం అయితే మంత్రి సీతక్కను కలిసి సమస్యను వివరించుతామన్నారు. రైతుల కోసం ఎలాంటి బేషాజాలకు పోయేది లేదని, సమస్య పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతులు ఎగ్గడి కోటయ్యా, సాయిని మహేష్, అల్లి చిట్టి, బీఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ,వలిబాబా, యలవర్తి శ్రీనివాస్, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, తాటి కృష్ణ, కూనూరు అశోక్, దడిగల సమ్మయ్యా, , గడదాసు సునీల్, ఉప సర్పంచ్ ఎల్లయ్యా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 1న చేరుకూరు నుండి ధర్మవరం రోడ్డు దిగ్బందనం

సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు.



**ప్రభాత వార్త వాజేడు** చేరుకూరు నుండి ధర్మవరం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఫారెస్ట్ అడ్డంకులు తొలగించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జూన్ 1న సోమవారం నాడు రోడ్డు దిగ్బందనం చేపట్టటం జరుగుతుందని జయప్రదం చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ అన్నారు.. ఈ రోజు గుమ్మడిదొడ్డి గ్రామం లో జరిగిన మండల కమిటీ సమావేశం లో రఘుపతిరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు కేర్రాగుట్టలకు ఇచ్చే శ్రద్ధ కూడా ప్రజా రవాణాకు ప్రజలకు ఇవ్వటం లేదని, ప్రమాదాలు జరిగి ప్రజలు హాస్పిటల్ బారిన పడుతున్న ఈ ప్రభుత్వాలకు చలనం లేదని, ఏజెన్సీ ప్రాంతం లో గోదావరి ఇసుకను ప్రభుత్వం అడ్డగోలుగా అమ్ముకొని రోడ్లు ధ్వంసం చేసి పట్టించుకున్న పాపాన పోలేదని, రోడ్డు నిర్మాణం కోసం ప్రజలు ఆందోళన చేస్తే నిధులు మంజూరు చేసిన, ఫారెస్ట్ అనుమతి ఇవ్వటం లేదని రోడ్డు వేడెల్పు చేస్తే బొంతపొదాలు తప్ప పోయేది ఏమి లేనప్పటికి భారీ చెట్లు పోతున్నట్లు ఫారెస్ట్ అధికారులు అడ్డంకులు పెడుతున్నారని కేర్రే గుట్టలకు లేని అడ్డంకులు ప్రజా రవాణాకు ఎందుకని వారు మాట్లాడుతూ అన్నారు, ఫారెస్ట్ శాఖ చైర్మన్ ఈ జిల్లా వాసి ఈ నియోజకవర్గం మాజీ ఏమ్మెల్యే అయి ఉండి కూడా ఫారెస్ట్ అధికారులతో ఎందుకు చర్చించటం లేదని ఈ జిల్లా మంత్రి సీతక్క, ఎంపీ ఎందుకు పట్టించుకోవటం లేదని, వారు మాట్లాడుతూ అన్నారు, పేరూరు, చింతూరు, ధర్మవరం, అయ్యవారిపేట చేరుకూరు గ్రామపంచాయతీ లు గ్రామసభలలో రోడ్డు సమస్య పై ఎందుకు తీర్మాణాలు చేసి ప్రభుత్వానికి పంపటం లేదని వారు మాట్లాడుతూ అన్నారు, ప్రజలతో ఓట్లు వేసుకొని గెలిచిన సర్పంచ్ లు ప్రజా సమస్యలు పట్టవా అని మాట్లాడుతూ విమర్శించారు గత అనేక మార్లు రోడ్డు సమస్య పై అధికారులకు ప్రభుత్వానికి విన్నవించు కున్న ఫలితం లేకపోవటం తో ఈ ఆందోళనకు పిలుపు ఇచ్చామని జూన్ 1 న చేరుకూరు నుండి ధర్మవరం రోడ్డు పూర్తిగా మూసివేసి ఆందోళన చేస్తాము అని దిగ్బందిస్తాం అని ఆ పరిధిలో గ్రామాల ప్రజలు ఆ ఒక్క రోజు ఈ పోరాటానికి సహకరించాలని వారు మాట్లాడుతూ అన్నారు ఈ సమావేశం కు బచ్చల కృష్ణబాబు అధ్యక్షతన జరగగా నాయకులు జేజ్జరి దామోదర్, తోలేం ముత్తయ్యా, గౌరారపు చంద్రశేఖర్, తల్లాడి ఉదయ, పాయం కుమారి, కుర్సం ప్రవీణ్, పూనెం కృష్ణబాబు, బలుసుపాటి నరేష్ పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**సీఐ పత్తిపాక దయాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త

బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గోవిందరావుపేట సీఐ దయాకర్ తెలిపారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ రవీందర్ సూచనలు మేరకు, సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దయాకర్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగను కులమతాలకు అతీతంగా, పరస్పర గౌరవ భావాలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. సామరస్య వాతావరణం నెలకొల్పడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలందరూ సోదరభావంతో పండుగను జరుపుకుంటే సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో నర్లాపూర్ ఎస్సై కమలాకర్, తాడ్వాయి ఎస్సై జగదీశ్, ఎస్సైలు అంజనేయులు, ఎర్రయ్యా, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కాటాపురం, గోవిందరావుపేట, భూసాపూర్, నార్లపురం, తాడ్వాయి ప్రాంతాల ముస్లిం మత పెద్దలు, బీజేపీ, ఏబీవీపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తాకి మేకల మృతి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



పంట పొలాలకు పోయే దారిలో రక్షణ సదుపాయం లేకుండా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తాకి రెండు మేకలు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. . గ్రామస్తులు, మేకల యజమాని పత్రి సారంగపాణి తెలిపిన వివరాల ప్రకారం పాలంపేట గ్రామ శివారులోనీ మూల పంపు వద్దకు మేకలను మంగళవారం ఉదయం మేతకు తీసుకెళ్లగా దారి పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ స్తంభానికి గల ఎర్త్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో మేకలు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. సుమారు 30 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని మేకల యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గద్దె కనీసం మీటర్ ఎత్తు కూడా లేదని. దారి పక్కనే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ లేకుండా హెచ్చరిక బోర్డు కూడా లేదని. గ్రామస్తులు తెలిపారు. తరచూ పంట పొలాల వద్దకు రైతులు ఇదే దారిన నడుస్తుంటారని. గతంలో కూడా ప్రమాదాలు జరిగాయని తెలిపారు, విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరారు. నిరుపేద సారంగపాణిని నష్టపరిహారం ఇప్పించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు,.

# ఎండ వేడికి మజ్జిగ ఉపశమనం

## కూల్ డ్రింక్ వద్దు.. మజ్జిక ముద్దు.

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సాయి పూజ సామాగ్రి షాప్ యజమాని తన ఉదారతను చాటుకున్నాడు. మండలంలోని మంగళవారం సంతలో ప్రజలకు 200 మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు భానుడి భగభగలకు విలవిలలాడుతున్న బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చారు ప్రస్తుతం ఎండలు మండిపోతుండటంతో రోడ్లపై ప్రయాణించే వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన సాయి పూజ సామాగ్రి షాప్ యజమాని వేల్పూరి ప్రేమ్ కుమార్ తన సొంత ఖర్చులతో బాటసారులకు చల్లటి మజ్జిగను వితరణ చేశారు. తీవ్రమైన ఎండ వేడిలో ప్రయాణిస్తున్న వారికి ఈ చల్లటి మజ్జిగ ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది. ఎండ దెబ్బ నుంచి కాపాడుకునేందుకు మజ్జిగ ఎంతగానో దోహదపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని,అన్నారు సమాజం పట్ల బాధ్యతగా స్పందించి, బాటసారుల దాహార్తిని తీర్చడంపై అభినందించారు. స్థానికులు మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మంచి పనిని పలువురు అభినందిస్తున్నారు."

# మెడికవర్ హాస్పిటల్ లో మరో అరుదైన గుండె శస్త్రచికిత్స విజయవంతం

**ప్రభాతవార్త సుబేదారి: :**

అత్యాధునిక గుండె చికిత్సల్లో తమ నైపుణ్యాన్ని మరోసారి చాటుతూ, వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్‌లో కార్డియోథొరాసిక్ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రవి కిరణ్ నాయకత్వంలోని వైద్య బృందం, తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి చేరిన 76 ఏళ్ల వృద్ధ హృదయ రోగికి అత్యంత క్లిష్టమైన హైరిస్క్ బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. తీవ్ర గుండెపోటుతో పాటు గుండె పనితీరు పూర్తిగా దెబ్బతినడం వల్ల రోగి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో ఆస్పత్రికి తరలివచ్చారు. ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకుపోవడం వల్ల ఏర్పడే ప్రాణాంతక పరిస్థితి అయిన అక్యూట్ పల్మనరీ ఎడిమా కారణంగా ఆయనకు తీవ్రమైన శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. ఆక్సిజన్ స్థాయిలను నిలబెట్టేందుకు నిరంతర నాన్‌ఇన్వేసివ్ వెంటిలేషన్ (వి।జు) సపోర్ట్ అవసరమైంది. రోగికి నిర్వహించిన కరోనరీ యాంజియోగ్రఫీ పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే మూడు ప్రధాన రక్తనాళాల్లో తీవ్ర బ్లాకేజీలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీనిని ట్రిపుల్ వెసెల్ డిసీజ్గా నిర్ధారించారు. అదనంగా, గుండె పంపింగ్ సామర్థ్యం కూడా తీవ్రంగా తగ్గిపోవడంతో శస్త్రచికిత్స మరింత సవాలుగా మారింది. రోగి పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసిన అనంతరం, కుటుంబ సభ్యులతో చర్చించి, ప్రాణాలను కాపాడేందుకు మరియు దీర్ఘకాలిక కోలికకు కరోనరీ



ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (దితితీబి) శస్త్రచికిత్సే ఉత్తమ మార్గమని డాక్టర్ రవి కిరణ్ మరియు ఆయన బృందం నిర్ణయించారు. గుండె పనితీరు బలహీనంగా ఉండటంతో, శస్త్రచికిత్సకు ముందు ..ఇంట్రాఆర్టిక్ బెలూన్ పంప్ (।తితీశి)..ను అమర్చి గుండెకు యాంత్రిక మద్దతు అందించారు. అనంతరం గుండెను ఆపకుండా నిర్వహించే ఆధునిక ఆఫ్‌పంప్ (బీటింగ్ హార్ట్) బైపాస్ టెక్నిక్ ద్వారా అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ విధానం తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగుల్లో శస్త్రచికిత్స ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ, "హైరిస్క్ గుండె రోగుల్లో ।తితీశి సపోర్ట్ వినియోగించడం అనేది ప్రత్యేక నైపుణ్యం, ఖచ్చితమైన ప్రణాళిక మరియు అత్యంత జాగ్రత్తతో కూడుకున్న ప్రక్రియ. సాధారణ బైపాస్ శస్త్రచికిత్సల్లో ఇది అవసరం కాకపోయినా, కొన్ని ప్రాణాపాయ పరిస్థితుల్లో ఇది ప్రాణాలను కాపాడగలదు. ఈ విజయవంతమైన చికిత్స ద్వారా వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక గుండె శస్త్రచికిత్స సేవలు, డాక్టర్ రవి కిరణ్ నేతృత్వంలోని వైద్య బృందం నైపుణ్యం మరోసారి స్పష్టమయ్యాయి. తీవ్రమైన గుండె వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఇది కొత్త ఆశను నింపుతోంది.

# పార్లమెంట్‌లో నీరుకుళ్ళ యువకుడికి అరుదైన గౌరవం

**ఆదాయపు పన్ను బిల్లు-2025 రూపకల్పనలో సేవలకు ప్రదీప్‌కు ప్రశంసా పత్రం**

**ఆత్మకూరు ప్రభాత వార్త మే 26**

మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అర్షం ప్రదీప్ భారత పార్లమెంట్‌లో మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఆదాయపు పన్ను బిల్లు-2025 ముసాయిదా తయారీ ప్రక్రియలో విశేష కృషి చేసినందుకు ఆయనకు లోక్‌సభ సచివాలయం నుంచి ప్రశంసా పత్రం లభించింది. మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో లోక్‌సభ సచివాలయం జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి బ్ప్యిబ్చు బ్ప్యి ప్రదీప్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ అధికారులు, సహోద్యోగులు ఆయన సేవలను కొనియాడారు. వరంగల్-హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన ప్రదీప్ సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న సమయంలోనే ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అయినప్పటికీ వ్యక్తిగత ఉద్యోగ అవకాశాల కంటే దేశ సేవకే ప్రాధాన్యత ఇస్తూ భారత పార్లమెంట్ లోక్‌సభ ఉద్యోగాన్ని ఎంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన అరుదైన నోటిఫికేషన్‌కు దరఖాస్తు



చేసిన ప్రదీప్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి భారత పార్లమెంట్ లోక్‌సభ సచివాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియామకం పొందారు. ఐదేళ్ల సేవల అనంతరం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా నూతన పార్లమెంట్ భవనం నిర్మాణ పనుల్లో కూడా సేవలందించి అధికారుల ప్రశంసలు అందుకున్నారు. తాజాగా ఆదాయపు పన్ను బిల్లు-2025 రూపకల్పనలో కీలక పాత్ర పోషించి మరోసారి గుర్తింపు పొందారు

# ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు

ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే మా బాధ్యతప్రతి బి ఎల్ ఎ ఒక సైనికుడిలా పని చేయాలి

రాష్ట్రంలో ఓట్ల తొలగింపుల పరిస్థితి రాకుండా అప్రమత్తంగా ఉండాలి

బి ఎల్ ఎ లు, బి ఎల్ ఓ లతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలి

కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులపై ప్రత్యేక నిఘా అవసరం

కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలి

వరంగల్ ఎంపీ

**మే 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల ( బి ఎల్ ఏ ) అవగాహన సదస్సులో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి గార్లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్"ను ఆవిష్కరించి, బి ఎల్ ఎ లకు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.... పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకుంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను



ప్రజలకు చేరవేయడంలో బి ఎల్ ఎ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇన్వెస్టిగేషన్ రివిజన్ ) ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి బి ఎల్ ఎ వద్ద తాజా ఓటర్ల జాబితా ఉండాలని, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మార్వోలు, నాయకులు పాల్గొన్నారు




# గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ధర్మసాగర్, మే 26 (ప్రభాతవార్త):**



గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ మండలం రాపకపల్లి గ్రామంలో ఎంఆర్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పులిపాక చిరంజీవి ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ నూతన గద్దె నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బందారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, సర్పంచ్ కందుకూరి జయేందర్ పాల్గొని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, గ్రామీణ యువత వర్గీకరణ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. చదువు మానేసిన విద్యార్థులు తిరిగి విద్యపై దృష్టి పెట్టాలని, చదువుకునే యువతకు ఎంఆర్పీఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్‌చార్జి గంగరాపు శ్రీనివాస్ మాదిగ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇమ్మడి సురేష్, కందుకూరి కరుణాకర్ మాదిగ, కందుకూరి శ్యామ్ సుందర్ మాదిగ, ఇమ్మడి ఉప్పలయ్య మాదిగ, ఇమ్మడి కరుణాకర్ మాదిగ, వస్కుల దేవరాజ్ మాదిగ, కందుకూరి కరణ్ మాదిగ, కందుకూరి మల్లేశం మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**ధర్మసాగర్, మే 26 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండలం కేశవనగర్ గ్రామానికి చెందిన విద్యామారి వేణు అకాల మరణం చెందగా, గ్రామ సర్పంచ్ జయ రాజేందర్ మంగళ వారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడం, అలాగే వారికి ఇద్దరు కుమార్తెలు ఉండటంతో వారి పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ జయ రాజేందర్ రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదవారికి అత్యాధునిక వైద్య సదుపాయం అభినందనీయం

**మే 26, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:రోగుల సేవలో దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సిటీ న్యూరో సెంటర్ వైద్య సేవలలో విశిష్ట ప్రస్థానాన్ని కొనసాగిస్తూ "ఏ డికేడ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ న్యూరో సైన్స్ అండ్ హార్ట్ " పేరుతో ప్రత్యేక బ్రోచర్‌ను రూపొందించింది. ఈ సందర్భంగా హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, సిటీ న్యూరో ఆస్పత్రి గత పదేళ్లుగా వైద్య రంగంలో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. హైదరాబాద్‌లో ఉన్న సిటీ న్యూరో సెంటర్ మూడు బ్రాంచ్‌ల ద్వారా ఇప్పటివరకు సుమారు 7 లక్షల మంది రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా, 18 వేలకుపైగా శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం గొప్ప విజయమని అన్నారు. ఒకవైపు క్లిష్టమైన మరియు అత్యాధునిక శస్త్రచికిత్సలు నిర్వహిస్తూనే, మరోవైపు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. న్యూరోసైన్సెస్ మరియు హార్ట్ కేర్ రంగాల్లో సిటీ న్యూరో సెంటర్ అందిస్తున్న నాణ్యమైన సేవలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎనస్థీసియా హెడ్ డాక్టర్ కృష్ణారెడ్డి, జనరల్ మేనేజర్ పి. రాము, ఆస్పత్రి సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు



# ప్రాణాలు తీస్తున్న భానుడు

**రాష్ట్ర స్థాయిలో**

**భగ్గుమ్మంటున్న ఎండలు..**

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు**

**పదులకు చేరిన మరణాలు**



వరంగల్ క్రైం మే 26 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయిలో ఎండాకాలం ఎండలతో భానుడు భగ్గుమంటున్నాడు. ఎండ వేడి తట్టుకోలేక పశుపక్షాది మనుషులు విలవిలలాడిపోతున్నారు. ఎండ తాపానికి తట్టుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎండ వేడి తట్టుకోలేక సుమారు రెండు పదులకు మరణాలు చేరుకున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా వయసుతో సంబంధం లేకుండా భానుడి వేడికి ఆహుతి అవుతున్నారు. ఇటీవల ఖిలా వరంగల్ మండలం 43 వ డివిజన్ మామునూరు గ్రామం జాన్సీ నగర్ కు చెందిన కొంగ ప్రదీప్35 అనే యువకుడు వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. వరంగల్ మండలం 11వ డివిజన్ కు చెందిన ఎదురే పుల్లయ్య 70 సంవత్సరాలు వడదెబ్బతో మృతి చెందారు. ఇటీవల 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి. వడదెబ్బకు గురైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. వృత్తిరీత్యా తిరుగుతున్న యువత ఇంటి వద్ద ఉన్న పెద్ద మనుషుల సైతం వడగాలుల నుండి కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వేసవి వేల ప్రయాణాలు చేసే వారు వాయిదా వేసుకోవడం మంచిదని తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఎండల నుండి సుమారు రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉంటున్న వేళ అవగాహన పెంచుకొని నడుచుకోవాలని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సామాజికవేత్తలు ప్రజా సంఘాల నాయకులు సూచిస్తున్నారు.




## పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చివేస్తే క్రిమినల్ కేసులు

**ప్రభుత్వ పథకాల రద్దుకు సిఫార్సు**

**వ్యవసాయ అధికారి హరిప్రసాద్**

గీసుగొండ ప్రభాతవార్త

ఈరోజు జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ కమీషనర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన ఆదేశాల మేరకు గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు మండల రైతాంగానికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న, వరి కోతల సీజన్ ముగుస్తున్న తరుణంలో చాలా గ్రామాల్లో రైతులు పంట మోడులను (స్టబుల్స్) పొలాల్లోనే విచక్షణారహితంగా తగులబెడుతున్నారని, ఈ పద్ధతి పర్యావరణానికే కాకుండా మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిప్పు పెట్టడం వల్ల భూమిలోని వానపాములు, మేలు చేసే సూక్ష్మజీవులు మరణించి భూసారం శాశ్వతంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. పంట వ్యర్థాలను తగులబెట్టడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు, జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా ఉంటాయని వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ( నిబంధనల ప్రకారం భూ విస్తీర్ణాన్ని బట్టి 2 ఎకరాల లోపు వారికి ..2,500, 2 నుండి 5 ఎకరాల వరకు ..5,000, 5 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే ప్రతిసారీ ..15,000 పర్యావరణ జరిమానా విధిస్తారు. దీనితో పాటు వాయు కాలుష్య నియంత్రణ చట్టం 1981 (సెక్షన్ 19, 37, 39) కింద గాలిని కలుషితం చేసినందుకు 3 నెలల వరకు జైలు శిక్ష లేదా ..10,000 జరిమానా విధిస్తారు. అలాగే, ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి, రహదారి భద్రతకు ముప్పు తలపెట్టినందుకు భారతీయ న్యాయ సంహిత 2023 ( సెక్షన్ 223, 274) ప్రకారం 1 నుండి 6 నెలల వరకు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇకపై ఏ గ్రామంలోనైనా రైతు పొలాల్లో పంట వ్యర్థాలను తగులబెడితే, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే రెవెన్యూ,పోలీస్ శాఖల ద్వారా తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హరి ప్రసాద్ బాబు తీవ్రంగాహెచ్చరించారు. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించిన రైతులకు ప్రభుత్వ పరంగా అందే రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ వంటి వ్యవసాయ సబ్సిడీలను, రాయితీలను శాశ్వతంగా నిలిపివేయడానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రోటవేటర్, మల్చర్ లేదా సూపర్ సీడర్ వంటి ఆధునిక యంత్రాల సహాయంతో పంట వ్యర్థాలను భూమిలోనే కలియదున్నాలని సూచించారు. దీనివల్ల అవి కొద్ది రోజుల్లో కుళ్ళిపోవడమే కాకుండా భూమికి మేలైన సేంద్రీయ ఎరువుగా మారి, తదుపరి పంటకు పెట్టుబడి ఖర్చును గణనీయంగా తగ్గిస్తుందని తెలపారు. ఈ నిబంధనలను ఖచ్చితంగా పాటించి వ్యవసాయ శాఖకు సహకరించాలని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి బి.హరి ప్రసాద్ బాబు విజ్ఞప్తి చేశారు.

## ఇండ్ల స్థలం కొలతల వివాదంలో గొడవ

**- వ్యక్తి ఆత్మహత్యాయత్నం**

**కేసు నమోదు చేసిన పోలీసులు**



గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని మంగళ తండాకు చెందిన కేలోతు కవిత ,భర్త :శ్రీధర్ తనకు ఉన్న ఇల్లు, ఇంటి స్థలాన్ని అప్పుల బాధల వల్ల వేరే వారికి అమ్మకానికి పెట్టారు. ఈ క్రమంలో తన ఆడ బిడ్డ అగు గూగులోతు విజయ, భువనగిరి , జరుపుల మంగమ్మ, భర్త: రమేష్, మంగళ తండా అనే మహిళలు ఆ స్థలాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. ఈ విషయమై ఈ నెల తేదీ : 24052026 న గ్రామ పెద్దల సమక్షంలో ఒక గుంట స్థలానికి రూ. 2,60,000 చొప్పున ధర నిర్ణయించి, ఒక లక్ష రూపాయలను అడ్వాన్స్‌గా చెల్లించారు. తెల్లారి తేదీ : 25052026 మధ్యాహ్నం 2:00 గంటల ప్రాంతంలో కవిత, ఆమె భర్త శ్రీధర్ గ్రామ పెద్దలతో కలిసి స్థలం కొలతలు వేసి గూగులోతు విజయ కు అప్పజెప్పాలనీ వెళ్లారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన కేలోతు శ్రీను, కేలోతు పద్మ, జరుపుల మంగమ్మ, జరుపుల రమేష్ ,గూగులోతు విజయ, కేలోతు గోరి (శ్రీను తల్లి) తదితరులు కవిత భర్త శ్రీధర్‌లతో గొడవకు దిగారు. బాధితులపై తీవ్ర పదజాలంతో బూతులు తిడుతూ, చేతులతో, చెప్పులతో అందరి ముందు కొట్టడంతో ఈ ఘోర అవమానాన్ని భరించలేక తీవ్ర మనస్తాపానికి గురైన కేలోతు శ్రీధర్.. తేదీ :25052026 సాయంత్రం 4:00 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నము చేసుకున్నాడు ప్రస్తుతం నర్సంపేటలోని రాజేంద్రప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని తన భార్య కవిత దరఖాస్తు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

## అక్రమ షాపులు తొలగింపు

వరంగల్ సిటి మే26 ప్రభాతవార్త



వరంగల్ సికెఎం ఆసుపత్రి రోడ్డు ను ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న షాపులను గ్రేటర్ అధికారులు మంగళవారం తొలగించారు. అసుపత్రి కి వెళ్ళే అంబులెన్స్ లకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న అక్రమ షాపులు, నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు తొలగించి రోడ్డును క్లియర్ చేశారు. స్థానిక అవసరాల మేరకు అత్యవసర వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోస్ట్ ఆఫీస్ నుండి సికెఎం ఆసుపత్రి వరకు అధికారులు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అత్యవసర వైద్య సేవలకు గర్భిణీలకు ఆటంకం కలగకుండా రహదారి విస్తరణ, ఆక్రమణల తొలగింపు చేపట్టడం జరిగింది. రోడ్డు అక్రమ షాపులు తొలగించే సమయంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు తలెత్తకుండా ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షుక్రు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సికెఎం ఆస్పత్రికి అంబులెన్స్ రావాలంటే ఈ రహదారి లోని పలు చిరు వ్యాపారస్తుల దుకాణాలు అడ్డంకిగా మారాయి ఎమర్జెన్సీగా వాహనం సకాలంలో ఆసుపత్రి కి చేరుకోలేకపోవడంతో పలువురు అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని పోవడం వలన రహదారికి అడ్డంకులను చేర వేగంగా షెడ్డులను చిరు దుకాణాల సముదాయాలను అధికారులు తొలగించి రహదారి క్లియర్ చేశారు. దీనితో పలువురు వాహన దారులు, ఆసుపత్రి కి వెళ్ళే వారు సంతోషం వ్యక్తం చేశారు.

## మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి

**వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ**

వర్ధన్నపేట/ మే 26 ప్రభాతవార్త.

మహిళలకు రాజకీయ రంగంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ కి ఉత్తరాలు రాసినట్లు కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ, జిల్లా కోఆర్డినేటర్ మమత , వర్ధన్నపేట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి తెలిపారు .కాంగ్రెస్ నేషనల్ మహిళా అధ్యక్షురాలు అల్కాలాంబ,కాంగ్రెస్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశానుసారం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, వర్ధన్నపేట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా రిజర్వేషన్ ఆజ్ కరో అభి కరో తక్షణమే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని పోస్ట్ కార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా సాధికారతకు చట్టబద్ధ హామీ అవసరమని అన్నారు. మహిళలకు శాసనసభలు, పార్లమెంటులో తగిన స్థానం కల్పించేందుకు బిల్లు అమలు కీలకమని పేర్కొన్నారు. పోస్ట్ కార్డుల ద్వారా ప్రజాభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చేరవేసే ప్రయత్నం చేస్తున్నామని, ప్రధానమంత్రి మోడీకి పోస్టు కార్డుల ద్వారా మహిళల మద్దతు తెలుపుతూ ఉత్తరాలు రాయడం జరిగిందన్నారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని, నిర్ణయాత్మక స్థానాల్లో మహిళల సంఖ్య పెరిగితే సమాజ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని తెలిపారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని వారు కోరారు. దేశ జనాభాలో సగానికి పైగా మహిళలే ఉన్నప్పటికీ శాసనసభలు, పార్లమెంట్‌లలో వారి ప్రాతినిధ్యం తక్కువగానే ఉందన్నారు. మహిళా సాధికారతకు నిజమైన అర్థం రావాలంటే రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోస్ట్ కార్డులు, వినతిపత్రాల ద్వారా ప్రధానిని కోరుతూ దేశవ్యాప్తంగా మహిళల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలుతో రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగి ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కౌన్సిలర్లు వర్ధన్నపేట మండల మహిళా నాయకురాలు అరుణ సాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత, వరంగల్ ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి సువర్ణ, వరంగల్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజర్ సెక్రెటరీ మమత శ్రీనివాస్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష, కార్యదర్శి బుర్రి సునీత, రజిత, పొశాల అరుణ, మహిళ ఉపసర్పంచ్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గుడుంబా విక్రయాలపై ఉక్కుపాదం

**-సి ఐ డి.విశ్వేశ్వర్**

**గీసుగొండ, మే 26 :** ప్రభాతవార్త. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా విక్రయాలపై గీసుగొండ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జాన్పాక గ్రామంలో మంగళవారం గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి 15 లీటర్ల నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. జాన్పాక గ్రామంలో బాదావత్ విజయ్ కుమార్ (22), బోడ సురేష్ (30) తమ నివాసాల వద్ద గుడుంబా విక్రయిస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీంతో పోలీసులు దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద 15 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా లభించగా, సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా సేవించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని సీఐ విశ్వేశ్వర్ హెచ్చరించారు. ఎవరైనా గుడుంబా తయారీ, రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రైతుల సమస్యలపై బీజేపీ ఆగ్రహం





### . జనగామ మార్కెట్ యార్డులో ప్రతినిధుల బృందం పర్యటన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

'రైతు గోస – బీజేపీ భరోస్తా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ బీజేపీ ప్రతినిధుల బృందం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన నాయకులు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో ముందస్తు ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. బీజేపీ పర్యటన ప్రకటించిన తర్వాతే ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు చేపట్టిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల కొరత, ధాన్యం ఎత్తివేతలో జాప్యం వంటి సమస్యలను రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. బీజేపీ సమస్యను లేవనెత్తడంతోనే అధికారులు స్పందించి చర్యలు ప్రారంభించారని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ధర, సకాలంలో కొనుగోలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) అందే వరకు, పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థికసాయం అందించిన పూర్వ విద్యార్థులు

బచ్చన్నపేట, మే 26 ప్రభాతవార్త :



ఇటీవల గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ చేయించుకుని విశ్రాంతి పొత్రికేయులు తేలుకంటి మురళికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అం దించి మానవత్వాన్ని చాటుకున్నారు. మురళికి రూ.70 వేల ఆర్థిక సాయం అందజేసి భరోసా కల్పించారు. మిత్రుడికి సహాయం చేయాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త చెన్న మాధవుని హరిచరణ్ రాజు రూ.20 వేలు, ఎన్‌ఆర్ఐ పులిగిళ్ల శ్రీనివాస్ రూ.10 వేలు, రెండు రాష్ట్రాల బుక్ సెల్లర్స్ ప్రతినిధి కట్కూరి శివకుమార్ రూ.10 వేలు అందజేశారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు బుర్ర రమేష్, కొమ్ము వేణు మాధవరావులు కలిపి రూ.10 వేలు సహాయం చేశారు. బొమ్మెన వెంకట కేశవర్ధన్ (బొమ్మెన రాజు), పెరుమాల్ల యాదగిరిలు ముందుండి కీలక పాత్ర పోషిం చారు. తనకు వైద్య పరంగా సహాయం చేసిన మిత్రులు, మిత్రురాళ్లందరికీ మురళి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేలు కంటి వేణుగోపాల్, తమ్మడి మహేందర్‌తో పాటు మురళి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు సమయాత్తం.

మహాదేవపూర్, మే 26, ప్రభాతవార్త

రాబోయే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతోందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను పీపీటీ ద్వారా వివరించారు. కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచిం చారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ స్థలాల నుంచి సరస్వతి ఘాట్ వరకు ఉచిత షటిల్ బస్సులను నడిపినట్లు చెప్పారు. గత ఆది పుష్కరాల రెండో రోజు భక్తులు పెద్ద ఎత్తున వచ్చిన వచ్చినరద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన నేపథ్యంలో, ఈసారిసరస్వతి అంత్యపుష్కరాల్లో వన్‌వే ట్రాఫిక్ విధానం అమలు చేయడంతో పాటు అదనపుపార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం..



లింగాలగణపురం, మే 26 ప్రభాతవార్త :

జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం సిరిపురం గ్రామ సమీపంలో సోమవారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం మృతురాలి వయస్సు సుమారు 60 నుంచి 70 సంవత్సరాల మధ్య ఉండవచ్చని తెలిపారు. ఆమె సన్నగా ఉండి నల్లని ఛాయ కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. మృతురాలు ఆరెంజ్ రంగు జాకెట్, పింక్ బోర్డర్ గల ముదురు రంగు చీర ధరించి ఉన్నట్లు వెల్లడించారు. మృతదేహం వద్ద కొన్ని నాణేలు, ఒక ప్లాస్టిక్ సంచి లభ్యమైనట్లు తెలిపారు. ప్రాథమికంగా ఆమె యాచకురాలిగా భావిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం మృతురాలి పూర్తి వివరాలు తెలియరాలేదని, ఘటనపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ మహిళను ఎవరైనా గుర్తించినా లేదా ఆమె కుటుంబ సభ్యుల వివరాలు తెలిసినా వెంటనే లింగాల ఘనపురం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించవలసిన ఫోన్ నంబర్లు: 8712685036 /8712685212 ఈ మేరకు లింగాల ఘనపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా 108 పైలెట్స్ డే..

నర్మెట, మే 26 ప్రభాతవార్త :



నర్మెట మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 108 సిబ్బంది మంగళవారం పాయిలెట్స్ డే ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ప్రమాదాలకు అస్వస్తులకు విషపురుగుల కాటుకు గురైన వారిని గ్రామాల నుండి సకాలంలో ఆసుపత్రులకు తరలించడంలో పైలెట్ పాత్ర కీలకమని అన్నారు. పైలెట్ రఘు రాజేష్, ఈఎన్ టి.వనజ, రాజు,పంచాయతీ కార్యదర్శి ఎం డి కాజా, నసీరుద్దీన్, కరోబార్ చిర్ర వెంకట్రెడ్డి, గ్రామస్తులు చింతకింది రమేష్, జావేద్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## కేకే ను కలిసిన కేయు విసి

ఎడ్యుకేషన్ కేయు, మే 26 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావును కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి సంబంధించిన పలు అకాడెమిక్, పరిపాలనా అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టడం, అలాగే యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నూతన నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి అధిక సహకారం అందించాలని ఉపకులపతి కోరారు. అదేవిధంగా విశ్వవిద్యాలయంలోని పి.వి. నరసింహారావు విజ్ఞాన కేంద్రానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కూడా ఉపకులపతి డాక్టర్ కె. కేశవరావును అభ్యర్థించారు. ఈ విషయాలపై డాక్టర్ కె. కేశవరావు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## బాల్య వివాహాలు వద్దు



కొడకండ్ల, మే 26 ప్రభాతవార్త :

బాల్య వివాహాలు ఎవరూ చేయవద్దని ఎంపీడీవో శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మహిళ విభాగానికి సంబంధించిన బాల్యవివాహాల రహిత నిర్మూలన కార్యక్రమం పై గోడ పత్రికను అధికారులు ఆవిష్కరించారు. సిడీపీవో విజయచంద్రిక మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడానికి అంగన్వాడి టీచర్లు సర్వే ఆధారంగా వారి పరిధిలో ఉన్న బాల్య వివాహాలను గుర్తించి సంబంధిత స్థానిక పోలీసులకు, చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. వక్తలు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్క బాల్యవివాహం జరుపుటకు వీలులేదని, బాల్యవివాహాలు నిర్మూలించుటకు దానికి సంబంధిత అధికారులు, గ్రామపెద్దలు, విద్యావంతులు , ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాలు నిర్మూలించడానికి అందరు సమిష్టిగా కలిసికట్టుగా సమావేశాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎమ్మార్వో అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎటువంటి బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత శాఖలను సమన్వయం చేస్తు అందరూ ముందుకుపోవాలని బాల్య వివాహాల నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, పూర్తిగా నిర్మూలించుటకు గ్రామ పెద్దలు సర్పంచులు దండోరా కార్యక్రమాలను వీధి వీధిన నిర్వహించాలని అలాగే బాల్య వివాహాలను చేసిన వారికి ,ప్రోత్సహించిన వారికి తగిన సెక్షన్ కింద కేసు నమోదు చేయబడుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సరళ, బుక్క సారిక , సఖి కేంద్రం సిబ్బంది రేణుక, సూపరిండెంట్ ఇందిరా టీచర్లు తల్లులు సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ,వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# లారీ సప్తై పేరుతో లక్షల దందా..?

-మక్కజొన్న కొనుగోలు కేంద్రంలో అవినీతి అనకొండలు? -మార్కెట్ చైర్మన్‌కాంట్రాక్టర్ కుమ్మక్కు..?

-రైతుల ఆరోపణలు తీవ్రంబస్తాకు రూ.10 ఇవ్వకపోతే లోడింగ్ బంద్..?

-లారీ సప్తై పేరుతో రోజుకు వేలల్లో వసూళ్లు -ఫోన్‌పే లావాదేవీలు?

-రైతు కళ్లలో కన్నీరుకనిపించని అధికారులకు రైతు జేబులోని రూ.10 రూ మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయా?

-కేంద్రం వద్ద తూకం కంటే వసూళ్లకే ఎక్కువ ప్రాధాన్యతా..?-వర్ష భయంలో రైతులు వసూళ్లలో మాత్రం రాజీ

నెక్కొండ, మే 26, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని మక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులపై అక్రమ వసూళ్ల భారం పడుతోందనే ఆరోపణలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి.లారీ లోడింగ్ పేరుతో ప్రతి బస్తాకు రైతుల వద్ద నుంచి రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.ఒక లారీలో సగటున 800 నుంచి 1000 బస్తాల వరకు మక్కజొన్న లోడ్ అవుతుండటంతో ఒక్కో లారీకి రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు వసూళ్లు జరుగుతున్నాయని రైతుల ఆరోపణ.డబ్బులు చెల్లించకపోతే బస్తాలను లారీలకు లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే మీ బస్తాలు అలాగే పడిపోతాయి అనే రీతిలో వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద మక్కజొన్న నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.వర్షాలు వస్తే మక్కజొన్న తడిసి నష్టపోతుందనే భయం రైతులను వెంటాడు తోంది. ఒకవైపు ప్రకృతి భయం, మరోవైపు మామూళ్ల భారం రైతులను గుప్పిట్లో పెట్టిందని రైతులు వాపోతున్నారు. కనీసం తాగునీరు, నీడ, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కూడా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, వసూళ్ల విష యంలో మాత్రం ఎలాంటి రాజీ లేదని ఆరోపి స్తున్నారు.లారీ కాంట్రాక్టర్తో మార్కెట్ చైర్మన్ మీలాఖత్ అయ్యి చుట్టపు చూపుతో పైసలు వసూలు చేస్తున్నారని రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

రోజూ క్యాష్ రూపంలో లారీ డ్రైవర్లకు డబ్బులు అందుతున్నాయనీ, ఫోన్‌పే ద్వారా కాంట్రాక్టర్ కు లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు బయటపడ్డాయి.కుప్పి లాగితే మరిన్ని విషయాలు బయటకు వస్తాయి అంటూ రైతులు సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు.ఈ వ్యవహారంపై ప్రశ్నిస్తే గతం లో మార్కెట్ చైర్మన్ మాత్రం నాకేం






తెలియదు అంతా సిబ్బందికే తెలుసు" అంటూ బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. అయితే డబ్బుల కోసం మాత్రం సొసైటీలపై పెత్తనం కొనసాగుతోందని, అధికారుల ముందు మాత్రం అమాయకుడిలా నటిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నెక్కొండ కేంద్రంలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని రైతులు అంటున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ రైతుల జేబులు ఖాళీ చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున వసూళ్లు జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులకు తెలియకపోవడం సాధ్యమేనా లేక తెలిసే కళ్లుమూసుకున్నారా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు.

మామూళ్లు మాత్రం తప్పనిసరా? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, మార్కెట్ నాయకులు మాత్రం లారీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వసూళ్ల పర్వానికి తెరలేపారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రశ్నించిన వారిపై అదంతే అంటూ ఉకుం జారీ చేస్తున్న తీరు రైతుల్లో మరింత ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

**-ఎమ్మెల్యేపై మాకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారు రైతులు..!**

**.....మార్కెట్ చైర్మన్, లారీ కాంట్రాక్టర్ తీరుపై రైతుల ఆవేద**

నెక్కొండ మక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ఎదురవుతున్న సమస్యలపై రైతులను వివరణ కోరగా, స్థానిక ఎమ్మెల్యేపై తమకు పూర్తి నమ్మకం ఉందని, రైతుల సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ఆ నమ్మకాన్ని కొందరు స్థానిక స్థాయి నాయకులు, సంబంధిత వ్యక్తులు వమ్ము చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ విపత్కర పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రంలో సహకారం అందించాల్సిన వారు అదనపు భారంగా మారుతున్నారని రైతులు వాపోయారు. మక్కజొన్న విక్రయాల కోసం కేంద్రాలకు వస్తున్న రైతులకు భరోసా కల్పించాల్సిన సమయంలో వివిధ సమస్యలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తీసుకుంటున్న చర్యలకు విరుద్ధంగా కొందరి వ్యవహార శైలి ఉండటం వల్ల రైతుల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అనుకూల వాతావరణం కల్పించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

## పీఎం సూర్య ఘర్ యోజన అవగాహన సదస్సు

నర్సంపేట,మే 26,ప్రభాతవార్త

పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ అధ్యక్షతన టిజి ఆర్ఈడిసిఓ డీఈ గంధం రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని సూర్యశక్తిని విద్యుత్ శక్తిగా మార్చుకుని స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ యోజన కింద 1 కిలోవాట్‌కు రూ.30 వేల,2కిలోవాట్లకు రూ.60 వేల,3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు.పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరమవుతుందని,ఆ భూమి సమీప సబ్‌స్టేషన్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని చెప్పారు.ఒక మెగావాట్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం సుమారు రూ.3.5 కోట్ల వరకు ఉంటుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 సంవత్సరాల పాటు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోందని,రుణ సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులు సంవత్సరానికి రూ.50 లక్షల నుంచి రూ.52 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.పీఎం కుసుమ్ రెండో విడత మార్గదర్శకాలు విడుదలైన వెంటనే రైతులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూసోలార్ వ్యవస్థల వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు



పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు.అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందే అవకాశం కూడా ఉందన్నారు.సోలార్ ప్యానెల్స్ ద్వారా సుమారు 25 సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ లభిస్తుందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,మున్సిపల్ కమీషనర్ భాస్కర్,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అరుణ, పారిజాతం,మున్సిపల్ కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న,రజిత,అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి,మెప్మా సిఎల్ఆర్పిలు రామగిరి మాధవి,సుమలత,ఆర్పిలు,అంగన్వాడీ టీచర్స్ రమాదేవి,గౌసియా,వాణి,అన్నపూర్ణ,మాధవి,మున్సిపల్ పరిధిలోని అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.




## వివాహిత హత్య కేసులో నిందితుడు అరెస్టు




నర్సంపేట, మే 26, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో జరిగిన వివాహిత హత్య కేసులో పోలీసులు చేదించారు. మంగళవారం నర్సంపేటలో ఏసీపీ రవీందర్ వివారాలను వెల్లడించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి సుమలత అదే గ్రామానికి చెందిన పాండవుల సురేష్‌తో వివాహేతర సంబంధం పెట్టుకొని కొన్ని సంవత్సరాలు కలిసి ఉన్నారన్నారు. కొన్ని రోజులుగా సుమలత సురేష్ పట్ల నిర్లక్ష్యంగా ఉండటం, అంతేకాకుండా నిత్యం ఫోన్ కాల్స్‌తో బిజీ కావడం సురేష్ తన ఫోన్‌కు రెస్పాండ్ కాకపోవడంతో ఆమెపై కోపాన్ని పెంచుకున్నారు. దీంతో ఈ నెల 20న సురేష్ సుమలతను వరంగల్‌కు రమ్మని పిలిచాడు. అదే రోజు సాయంత్రం ఇద్దరు కలిసి బైక్‌పై లక్ష్మీపురం గ్రామానికి బయల్దేరారు. ఎలాగైనా సుమలతను హత్యమార్చాలనే ఉద్దేశంతో కాశిబుగ్గలో కత్తి కొనుగోలు చేసి లక్ష్మీపురం శివారు కెనాల్ వద్దకు చేరుకున్నారు. కొద్దిసేపు ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మధ్యం మత్తులో ఉన్న సురేష్ సుమలతపై దాడి చేసి కత్తితో గొంతు కోశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం స్థానిక పోలీసులు విచారణ చేపట్టి హత్యకు ఉపయోగించిన కత్తితో ఆదారాలను సేకరించారు. దీంతో సురేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా సుమలతను తానే హత్య చేశానని ఒప్పుకున్నట్లు ఏసీపీ తెలిపారు.

## రైతుల ఖాతాల్లో తక్షణమే డబ్బులు జమచేయాలి

చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్నల డబ్బులు రైతుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని ఎంసిపిఐయు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మార్క్ పేడ్ సెంటర్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన మొక్కజొన్న డబ్బులు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదన్నారు. ఆరుకాలం కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తే అమ్ముకున్న పంటకి ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాలో డబ్బులు వేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెచ్చిన అప్పులకి వడ్డీలు పెరుగుతున్నాయని రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్న వెంటనే పది రోజుల్లో వేయాల్సిన డబ్బులు నెలలు కావస్తుందని మండిపడ్డారు. తక్షణమే మొక్కజొన్న డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నర్సంపేట,మే 26,ప్రభాతవార్త



నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గురిజాల సర్పంచ్ బండారి చందర్ రావు ఆధ్వర్యంలో కొత్త బిక్షపతి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.1,20,000 అక్షరాల (ఒక లక్ష రూపాయల ఇరవై వేలు) చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఐ పార్టీ అధ్యక్షులు సిరపురపు నర్సయ్య,ఉపసర్పంచ్ కారు సారయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రబోయిన ఏకంభ్రం, అల్లి రాజు కుమార్,ఉపాధక్షులు నర్ర కుమారస్వామి, గడ్డం శ్రీనివాస్, కార్యదర్శి మాదారపు అశోక్ గౌరవ అధ్యక్షులు కంకల ఓనప,సీనియర్ నాయకులు నామాల రమేష్,పోటు ప్రభాకర్,పోటు రమేష్, కొక్కుసదానందం,కూనమళ్ళ కొమ్మాలు పోటు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బాలల హక్కుల పై మాక్ పార్లమెంట్

**భూపాలపల్లి టౌన్, మే 26, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక 99 రోజుల వేడుకలో భాగంగా బాలల హక్కులు మరియు మాక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి మండలం నుండి 3 నుండి 5 మంది కిశోర బాలిక సంఘ లీడర్ల కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి డబ్ల్యు ఓ మాట్లాడుతూ కిశోర బాలికలు వారి ఎదుగుదల, పోషణ, పౌష్టికాహారం వంటి అంశాలపై కూలంకుషంగా వివరించడం జరిగింది. డి.ఆర్.డి.ఓ బాలికల యొక్క భద్రత మరియు రక్షణ కొరకు సంఘాలు ఎంతగానో దోహదపడతాయని బడి మనేసిని బాలికలు



ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అభ్యసించడానికి దోహదపడతాయని మరియు పాఠశాలలు పారిశుద్ధం, మరియు ఆరోగ్య సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని తెలియజేసినారు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 15 నుండి 18 సం.ల వయస్సు గల కిషోర బాలికలను కిషోర బాలికల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని బాలికల యొక్క సమస్యల పై చేర్చించాలని బాలికల పై ఏర్పడే సమస్యలను సంఘాల ద్వారా పరిష్కరించుకోవాలని తెలియజేసినారు. స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక ఇప్పటి నుండే బాలిక సంఘాల ద్వారా పొడుపు చేసుకోవచ్చు అని ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవచ్చని అందరు సైకిల్ తొక్కడం నేర్చుకోవాలని అన్ని హై స్కూల్ స్థాయిలో ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందుబాటులో ఉన్నందున అవసరమున్న బాలికలు ఉపయోగించుకోవాలని తెలియజేసినారు. బాలికల రక్షణ కోసం కటినమైన చట్టాలు ఉన్నవి మరియు ఆత్మ రక్షణ కోసం శిక్షణ అందరు కూడా తీసుకోవాలని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ చైర్మెన్ బుర్ర కొమురయ్య గౌడ్, కౌన్సిలర్లు ,సెర్ఫ్ సిబ్బంది వివిధ మండలాల నుండి వచ్చిన బాలికలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో బతుకు ఆగం

### బాల్యవివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి

### పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య

**గణపురం, మే 26,ప్రభాతవార్త,**

గణపురం బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలని పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య తెలిపారు, మంగళవారం జంగుపల్లి అంగన్వాడి కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా, బాల్య వివాహం – బతుకు ఆగం, అనే నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ ఉడుత సాంబయ్య మాట్లాడుతూ, బాల్యవివాహాలు బాలికల జీవితాలను అర్థాంతరంగా నిలిపివేసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. చిన్న వయస్సులో వివాహం జరగడం వల్ల బాలికల చదువు మధ్యలోనే ఆగిపోవడంతో పాటు, ఆరోగ్యపరమైన సమస్యలు, మానసిక ఒత్తిడి, కుటుంబ బాధ్యతలు వంటి అనేక ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు ఆర్థిక స్వావలంబన ఎంతో అవసరమని, తల్లిదండ్రులు బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని తెలిపారు, బాల్య వివాహం – బతుకు ఆగం అనే నినాదాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. బాల్యవివాహాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలు జరిపించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. పెళ్లిలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొన్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 181 (మహిళా హెల్ప్‌లైన్), 14567 వంటి అత్యవసర సేవా నంబర్ల గురించి వివరించి, ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

**రేగొండ మే 26 ప్రభాతవార్త :**



విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలో ని తిరుమలగిరి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన ఓరువాల రాజు ఆవు వ్యవసాయ భావి వద్ద మేత మేస్తుండగా కిందికి వేలాడుతున్న విద్యుత్తు తీగలు తాకి అక్కడికి అక్కడికే మృతి చెందింది. సుమారు 40 వేల రూపాల విలువ చేసే ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబం లో విషాదం అలుముకుంది. కాగా విద్యుత్ అధికారుల నిరక్ష్యం వల్లే ఆవు మృతి చెందిందని గ్రామంలోని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నాయని అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిరక్ష్యం మూలంగానే ఆవు మృతి చెందిందని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేలాడుతున్న వైర్లను సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సింగరేణి పరిరక్షణకు యువ కార్మికులు ముందుకు రావాలి

### ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్

**భూపాలపల్లి, మే 26, ప్రభాతవార్త**



సింగరేణి సంస్థను ప్రభుత్వాలు ఆర్థిక వనరుగా ఉపయోగించడం ఆందోళనకరమని ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కూడా సింగరేణిపై ఇంత భారం వేయలేదని, ప్రస్తుతం సింగరేణి నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం వల్ల సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కిట్లు, మెడికల్ కాలేజీలు, గురుకుల పాఠశాలలు వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు సింగరేణి నిధులు వినియోగించడం సరైన విధానం కాదన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు సింగరేణి ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 గనులు మూతపడ్డాయని, ఒక్క కొత్త గని కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. ఒకప్పుడు 1.20 లక్షల మంది కార్మికులు పనిచేసిన సింగరేణిలో ప్రస్తుతం ఉద్యోగుల సంఖ్య 40 వేలకే పరిమితమైందని అన్నారు. యువ కార్మికులను"జనరల్ అసిస్టెంట్" పేరుతో అన్ని పనులు చేయించుకుంటూ వారి హక్కులను నిరక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జనరల్ అసిస్టెంట్లను"మల్టీ జాబ్ వర్కర్స్"గా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పెట్టిన ఇద్దరిపై కేసు

**రేగొండ మే 26 ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పెట్టిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఈనెల 23న రేగొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తనపై, తన మిత్రుడిని బదనం చేయడానికి కావాలనే ఉద్దేశంతో ఫేక్ న్యూస్ పెట్టి, బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యలో గొడవ జరిగేలా రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నాడని గ్రామానికి చెందిన గుర్రాల సుమన్ రెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఈ విషయంపై సుమన్ రెడ్డిని విచారించగా యువ నేస్తం గ్రూపులో పోస్టులు పెట్టిన విషయం వాస్తవమేనని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన కోలేపాక బిక్షపతి ఆ పోస్ట్ పెట్టమని చెప్పడంతోనే పెట్టానని చెప్పినట్లు ఎస్సై తెలిపారు. కాగా వాట్సాప్ గ్రూపులో ఫేక్ న్యూస్ పెట్టిన గుర్రాల సుమన్ రెడ్డి, పోస్ట్ పెట్టమని ప్రోత్సహించిన బిఆర్ఎస్ నాయకులు కోలపాక బిక్షపతి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై దాసరి సుధాకర్ మాట్లాడుతూ తప్పుడు పోస్టుల వల్ల గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య అపోహాలు ఏర్పడి, గొడవలకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యవహరించిన సుమన్ రెడ్డి పై, అతనిని ప్రోత్సహించిన కోలేపాక బిక్షపతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. సోషల్ మీడియా గ్రూపుల్లో ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు ఒకటికి రెండుసార్లు నిర్ధారించుకొని, తప్పుడు ప్రచారం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. వ్యక్తులు లేదా వర్గాల మధ్య విభేదాలు సృష్టించేలా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై తక్షణమే చర్య తీసుకోవాలి

### రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

**గణపురం, మే 26,ప్రభాతవార్త,**

గణపురం రైతులు ఆరు కాలం కష్టపడి పంట పండించి అమ్మడానికి పోతే మిల్లర్లు ఐదు నుండి ఏడు కిలోల కోత అని చెప్పి అన్లోడ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నా రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొబ్బాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి కన్నూరి కుమారస్వామి, ఒక పకటనలో డిమాండ్ చేశారు, రైతుల ధాన్యాన్ని ఎలాంటి కోత విధించకుండా మిల్లర్లు వడ్లు దింపుకోవాలని డిమాండ్ చేశారు, రైతుల ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే. గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మిల్లులు పరిశీలించి మిల్లర్లకు చెప్పిన వారి మాటలను బేఖాతరు చేస్తూ తాలు పేరుతో ఐదు కిలోల కోత విధిస్తేనే దింపుకుంటాము లేని ఎడల మీ వడ్లు మీరు తీసుకుపొమ్మని రైతులను రైతులను ఎండలో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, మిల్లర్లు సిండికేట్ గా మారి ఎక్కడికిపోయినా ఇదే విధంగా రైస్ మిల్లర్లు మాట్లాడుతుండటంతో ఏ దిక్కులేని స్థితిలో రైతులు ఎంతో కోతపెట్టుకొని దింపుకోండి అని బ్రతిమిలాడి పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు, దీనిపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు సరైన న్యాయము చేయాలని!! డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలోపి వై ఎల్ నాయకులు పావురాల బిక్షపతి, భూపాలపల్లి జిల్లా రైతు కూలి సంఘం అధ్యక్షులు తాళ్ల రజోకర్ కార్యదర్శి రత్నం రవ్వాలు, తదితరులు పాల్గొన్నారు

## పోస్ట్‌మెట్రిక్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్సమెంట్ తేదీ పొడగింపు..

**భూపాలపల్లి టౌన్, మే 26, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 202526 సంవత్సరానికి గాను అన్ని కళాశాలలో చదువుచున్న యస్.సి/ యస్.టి/బి.సి/ఇ.బి.సి/ వికలాంగ/మైనారిట ,ఫ్రెష్ మరియు రెన్యువల్ విద్యార్థిని విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు విషయంలో ఏప్రిల్ మొదటి వారంలో తలెత్తిన సాంకేతిక లోపం ద్వారా నమెదు చేసుకోలేని అర్హాత గల విద్యార్థిని విద్యార్థులలకు మరొక అవకాశంగా తేదీ: 31.05.2026 వరకు గడువు తేదీ పొడగించబడినది అర్హులైన విద్యార్థిని విద్యార్థులు ఫీజు రీయింబర్సమెంట్ కొరకు తెలంగాణ ఈపాస్ వెబ్ సైట్ నందు 31.05.2026 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు గడువు తేదీ పొడగించబడినది అని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఇ. ఇందిరా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు..

## పిడుగు పడి యువకుడు మృతి

**రేగొండ మే 26 ప్రభాతవార్త :**



పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాల గ్రామంలో జరిగింది. స్థానికుల కథల మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిప్పారపు నాగరాజు (32) మంగళవారం సాయంత్రం గాలి దుమారం వస్తుండడంతో వ్యవసాయ భావి వద్ద కట్టేసిన ఎడ్లను తీసుకురావడానికి వెళ్తున్న క్రమంలో గ్రామ శివారులో పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ దాసరి సుధాకర్ చేరుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతుడి భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు. కాగా వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే నిరుపేద అయిన నాగరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

# ఫారెస్ట్, అసైన్డ్ భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఫారెస్ట్, అసైన్డ్ రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఫారెస్ట్ అసైన్డ్ భూ సమస్యల పరిష్కారం కోసం మండల రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని పరిష్కరించాలన్నారు. జెన్ సిపాయి భూములు మొదటి వార్‌లో తరతరాల నుండి వారికి వచ్చాయని నెల్లికుదురు, నర్సింహులగూడెంలో సుమారు 250ఎకరాల భూమి ఉంటుందన్నారు. అలాగే సీతానాగారం,



గుండెంగా, ముడుపుగల్, నారాయణపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న చిన్నచిన్న భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ప్రస్తుతం నిజమైన లబ్ధిదారులు ఉన్నారని వారిని మాత్రమే గుర్తించాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ మాట్లాడుతూ ఫారెస్ట్, రెవెన్యూ భూ సమస్యలపై పరిష్కారానికి సంబందిత శాఖల వారు జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ నిబందనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు పరిష్కరించి అర్హులైన నిరుపేదలకు పట్టాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తరుపున కృషిచేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, తహాశీల్దార్లు, సర్వే ల్యాండ్ అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## గార్ల మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవం

గార్ల,మే26,ప్రభాతవార్త:



గార్ల మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోగా మంలడల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా పెద్దకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా మర్రిగూడెం సర్పంచ్ భూకనయ రాంసింగ్ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన ఇతర సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో 14మంది సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

మహబూబాబాద్ రూరల్,మే26,ప్రభాతవార్త:



జిల్లాలోని భజనతండాలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ అంజలి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 15వాహనాలను గుర్తించారు. 100కిలోల నల్లబెల్లం, 20లీటర్ల గుడుంబా, 20కిలోల పటిక, 16బీర్ బాటిళ్లు స్వాదీనం చేసుకున్నారు. అదేవిధంగా 200లీటర్ల బెల్లం పానకంను అక్కడికక్కడే ద్వంసం చేశారు. పలువురుపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ దొంగతనాలు, చైన్‌స్నాచింగ్ ఘటనలు, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగం, చెరువులో ఈతకు వెళ్లడం వలన కలిగే ప్రమాదాలు, గంజాయి దుష్ప్రభవాలు, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల సంచారం, గంజాయి విక్రయాలు, గుడుంబా తయారీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ దాడుల్లో సర్కిల్ ఫోర్స్, క్యూ ఆర్ టీ ఫోర్స్, ఏఆర్ మహిళా పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 40మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం,మే26,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు, ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల మద్యలో ఎవరు కూడా బయటకు రావోద్దని, ముఖ్యంగా వృద్దులు, చిన్నారులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎండతీవ్రత వలన వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరుచుగా నీరు, మజ్జిగ, కొబ్బరినీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపి, రుమాలు వంటిని ధరించాలన్నారు. వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరుగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లటి ప్రదేశానికి తరలించి తడిగుడ్డతో తుడువాలన్నారు. ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తుమ్మల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వర్చువల్ మహానాడును జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,మే26,ప్రభాతవార్త:



ఈ నెల 27,28తేదీల్లో జరిగే వర్చువల్ మహానాడును విజయవంతం చేయాలని టిడిపి పార్టీ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో వర్చువల్ మహానాడు ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ సభ్యత్వ కార్డులు వెంట తెచ్చుకొని మైటిడిపి యాప్ ద్వారా వర్చువల్ మహానాడు ప్రాంగాణంలో హాజరు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ నెల 28న స్వర్గీయ ఎన్.టి.ఆర్ జయంతిని జరుపుకోవాని కోరారు. ఈ సమావేశంలో వెంకటనారాయణ, పిట్టల రాము, బొమ్మ వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీభివృద్ధిలో మల్టీపర్పస్ వర్కర్స్ పాత్ర కీలకం

మరిపెడ,మే26,ప్రభాతవార్త:



మరిపెడ మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధిలో మల్టీపర్పస్ వర్కర్స్ సేవలు కీలకమని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 48గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ కృషి వలన గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఐకమత్యంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించారు. మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా అలువాల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా వేణు, ఉపాధ్యక్షునిగా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా బాలు, కోశాధికారిగా యాకుబ్‌అలీ, ప్రచార కార్యదర్శిగా మహేష్‌లు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సోమ్‌లాల్, ఆయా గ్రామాల మల్టీపర్పస్ వర్కర్‌లు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి

బయ్యారం,మే26,ప్రభాతవార్త:



పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని జగ్గుతండా ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత పదిరోజుల్లోనే మూడవ సారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. పెట్రోల్‌పై లీటరుకు 2.61రూపాయలు, డిజిల్‌పై 2.71 రూపాయలు పెంచడంతో గత పది రోజుల్లో లీటర్ పెట్రోల్ రూ.7.38పెట్రోల్, డిజిల్‌పై రూ.7.49పైసలు పెంచడం దారుణమన్నారు. ఒక వైపు దేశ ప్రధాని మోడీ ప్రజలకు పొదుపు చేయాలని చెప్పి ఆయన మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఏమిటని ప్రశ్నించారు. చమురు సంస్థల ఒత్తిడితో పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం రూ.15వరకు పెంచడానికి సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇతర ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు, నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల సరకుల ధరలు మరింత పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డిజల్ ధరలను తక్షణమే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉద్యమకారులందరిని రాష్ట్రప్రభుత్వం గుర్తించాలి

గార్ల,మే26,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలి, మలిదశ ఉద్యమకారులందరిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉద్యమ కారులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని మలిదశ ఉద్యమకారుడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ భూక్య నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఖమ్మం పట్టణంలోని నిర్వహించిన ఉద్యమకారుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేకే కమిటీలో డాక్టర్ పిడమర్తి రవిని కమిటీ సభ్యులుగా తీసుకుంటే బాగుండేదని సూచించారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులందరిని గుర్తించి వారికి ఇచ్చిన హామిలను నెరవేర్చాలని, బలిదానం చేసుకున్న వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలువాలని కోరారు. కమిటీ వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



# మొక్కజొన్న రవాణా కొరత సృష్టించవద్దు

**ఇనుగుర్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏఎంవీఐ సాయిచరణ్**

**ఇనుగుర్తి, మే 26, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో నెలకొన్న రవాణా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. లారీల కొరతతో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు కేంద్రంలోనే గుట్టలుగా పేరుకుపోవడం, మరోవైపు అకాల వర్షాల ముప్పు పొంచి ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్ మంగళవారం స్థానిక కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.



క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షి ంచిన ఆయన.. లారీలు దొరకని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా స్థానికంగా ఉన్న ట్రాక్టర్లను వినియోగించుకోవాలని నిర్ణయించారు. వెంటనే ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో మాట్లాడి రవాణాకు ఒప్పించడమే కాకుండా, స్థానిక ఎస్సై కరుణాకర్ సమక్షంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. రవాణాకు నోచుకోక నిలిచిపోయిన సుమారు 6 వేల మొక్కజొన్న బస్తాలను వెంటనే కాంటా వేయించి కేంద్రం నుండి సురక్షి తంగా తరలించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐ సాయిచరణ్ మాట్లాడుతూ.. వాతావరణం అనుకూలించని వేళ ధాన్యం తడిసి రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కావాలనే వాహనాలను అందుబాటులో ఉంచకుండా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని రవాణాదారులను హెచ్చరించారు. రైతుల ఆందోళనను తొలగించేలా రవాణాశాఖ మరియు పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక ట్రాక్టర్ డ్రైవర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండ

**బాలాజీ నాయక్ కుటుంబాన్ని మాజీ ఎంపీ మాలోత్ కవిత**

**ఇనుగుర్తి, మే 26, ప్రభాతవార్త:**



ఇనుగుర్తి మండలం చిన్ననాగరం గ్రామానికి చెందిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు బాలాజీ నాయక్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం విదితమే. ఈ విషాద ఘటన నేపథ్యంలో మంగళవారం మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవిత మాలోత్, నాయకురాలు హరిత కటికనేని చిన్ననాగరం గ్రామానికి చేరుకుని బాలాజీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను వారు ఓదార్చి, అధైర్యపడ వద్దని, పార్టీ పరంగా వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీ కవిత మాలోత్ వెంట బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు బైరు కొమురయ్య, చెడుపాక యాకూబ్, బండారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, బొబ్బల ముత్తయ్య, వాడపల్లి కొండయ్య, భూక్య వెంకన్న, చెడుపాక సురేష్, చెడుపాక యాకన్న, గుండ్ల వెంకన్న, గుడాల చంద్రారెడ్డి తదితరులు పాల్గొని బాలాజీ నాయక్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆలయానికి విరాళాలు

**నరసింహుల పేట మే 26 ప్రభాత వార్త**

మండల కేంద్రంలో పిచ్చి రామ్ తండా వెళ్లే మార్గంలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన ఆకుతోట సంపత్ మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అభివృద్ధికి 25వేల రూపాయలు ఆలయ అభివృద్ధికి ఆలయ నిర్మాణ నిర్వాకులు అలవాల రవికుమార్ అందజేశారు ఆలయ అభివృద్ధికి సహకరించడంతో నిర్వాహకులు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో తోట సురేష్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల పట్ల చైతన్యం కావాలి

**నెల్లికుదురు మే 26 ప్రభాతవార్త :**




బాల్యవివాహాల పట్ల మహిళలు యువతు లేకాకుండా ప్రతి ఒక్కరు అవగాహనతో చైతన్యం కలిగి ఉండాలని ఎంపీడీవో సింగారపు కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 99రోజుల "ప్రజా పాలనప్రగతి" ప్రణాళిక, విమెన్స్ వీక్ లో భాగంగా "బాల్య వివాహ రహిత తెలంగాణ" అవగాహన సదస్సును మండల స్థాయిలో నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు కిషోర బాలికలకు, మత సంస్థ పెద్దలకు, తల్లులకు,గ్రామస్థులకు బాల్య వివాహం వళ్ళ జరిగే నష్టాలు, దీనికి సంబంధించిన చట్టాలను పని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్న వేధింపులపై బేటి బచావో బేటి పడావో, ఐసిడిఎస్ టోల్ ఫ్రీ నంబర్స్ పై అవగాహన కల్పించారు. సిడిపిఓ కమలదేవి , ఏ సి డి పి ఓ విజయ లక్షి ్మ, సంకీర్తన , మెడికల్ ఆఫీసర్ డా" రమ్య, సూపర్వైజర్లు సరిత, మల్లీశ్వరి, ఉషారాణి, పోలీస్ సిబ్బంది,చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వై జర్ ప్రభు, మిషన్ శక్తి కోరే మహేశ్వరి, సఖి డిసి నయినీ శ్రావణి, ఏ డబ్ల్యు టి , ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, బైక్ ఢీకొని కూలీలకు గాయాలు

**చిన్నగూడూరు,మే26,ప్రభాతవార్త:**

చిన్నగూడూరు మండలంలో ట్రాక్టర్, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ నుండి చిన్నగూడూరు వైపు వెళ్తున్న ట్రాక్టర్, చిన్నగూడూరు నుండి నేరడకు చెందిన కూలీలు పనులు ముగించుకొని బైక్‌పై వేళ్తున్న క్రమంలో ఎదురేదురుగా ఢీకొన్నాయి. విషయం తెలుసుకున్న చిన్నగూడురు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు.

## కాళికమాత జాతరలో భక్తుల సందడి

**మరిపెడ,మే26,ప్రభాతవార్త:**

మండలంలోని మున్సిపాలిటి పరిధి దేశతండాలో కాళికమాత తొలి వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు ఉత్సవాల్లో చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను ఆద్యాత్మిక పరవశానికి గురిచేశాయి. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేశతండాలో నిర్వహించిన కాళికమాత తొలి వార్షికోత్సవ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# తొర్రూరు వార్త

## బ్యాంకు మంజూరుకు వినతి

**నెల్లికుదురు మే 26 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో నూతన బ్యాంకు మంజూరు అయ్యేలా సహకారం అందించాలని బిజెపి మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు మంగళవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలోని పెద్ద చెరువు అభివృద్ధి తోపాటు రైతులకు ఉచిత స్ప్రే పంపుల పంపిణీ త్వరగా చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు

## నీటి పొదుపు పై అధికారులకు వీడియో కాన్ఫరెన్స్

**నెల్లికుదురు మే 26 ప్రభాతవార్త :**



జల్ సంచాయ్ జన్ భగీదరి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పెంపు తో పాటు నీటి పొదుపు పై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవో తోపాటు పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఇందులో వర్షపు నీటిని ఒడిసి పట్టడం ఇంకుడు గుంతల నిర్మాణం చెక్ డ్యాములు గుర్తింపు లను అన్ని శాఖల సమన్వయంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో వాటిని గుర్తించి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది ఇంకా అవసరమైన ఇంకుడు గుంతల మంజూరుకు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందని కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, ఎంపీ ఓ బానోత్ పద్మ, కార్యదర్శులు మధు వినోద్ షఫీ ఆంజనేయులు కృష్ణ బాలాజీ మోనిక తదితరులు ఉన్నారు

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎస్సై వెంకన్న**

**నరసింహుల పేట మే 26 ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై బానోత్ వెంకన్న వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వర్షాకాలం సీజన్లో రైతులకు విత్తనాలు ఎరువులు విక్రయించేటప్పుడు నకిలీ విత్తనాలను విక్రయించిన ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎక్కువ ధరలకు ఎరువుల విక్రయించిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు రైతులు కూడా విత్తనాలు ఎరువులు కొనేటప్పుడు తప్పనిసరిగా సంబంధిత రసీదులను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మోనిక తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి బూత్ ఏజెంట్ ఒక సైనికుడిలా పనిచేయాలి

**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో మంగళవారం నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు,వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య గారు,డీసీసీ అధ్యక్షులు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు..ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ఓటర్ల వివరాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రక్రియపై ప్రత్యేకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పూర్తి స్థాయి పట్టణ వాతావరణంలో ఉండటంతో ఓటర్లను గుర్తించడం, వారి వివరాలను నిరంతరం అప్‌డేట్ చేయడం చాలా క్లిష్టమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రజలు తరచూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం, అద్దె ఇళ్లలో నివసించడం, ఉద్యోగాల కారణంగా చిరునామాలు మారడం వల్ల ఓటరు జాబితాలో ఖచ్చితత్వం నిలుపుకోవడం సవాల్‌గా మారుతుందని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో శీ.శి ప్రక్రియ మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు.గతంలో 2002లో జరిగిన శీ.శి ప్రక్రియ మళ్లీ 2026లో నిర్వహించబడుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లు దీనిని



అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరును మ్యాపింగ్ చేసుకోవడం, కుటుంబాల వారీగా వివరాలు నమోదు చేయడం, కొత్త ఓటర్ల గుర్తింపు, మారిన ఓటర్ల వివరాల సవరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం చేస్తే భారీ నష్టం జరిగే అవకాశముందని ఎమ్మెల్యే హెచ్చరించారు. సరైన మ్యాపింగ్ లేకపోతే అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తప్పిపోవడం, డూప్లికేట్ నమోదులు పెరగడం, పోలింగ్ రోజు గందరగోళ పరిస్థితులు తలెత్తడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తగూడ ఆదివాసి బిడ్డకు డాక్టరేట్

**కొత్తగూడ మే 26 ప్రభాతవార్త**



మండలం మారుమూల గ్రామమైన తాటివారివేంపల్లి. కనీస సౌకర్యాలు లేని ఆ పల్లెటూరిలో పుట్టిన ఒక ఆదివాసీ బిడ్డ ఇప్పుడు గ్రామాన్ని.... తల్లిదండ్రులను...దేశం గర్వించే స్థాయికి ఎదిగింది. ఆమె పేరు చుంచా లక్ష్మీ ప్రసన్న. చుంచా లక్ష్మయ్య, పద్మల నిత్య కష్టం, ఆకలి మంటలను ఓర్చుకుని చదివించిన ఆకూతురు చదువు ఇప్పుడు వృథా పోలేదు. బెంగళూరులోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ లో సాయిల్ సైన్స్ విభాగంలో ఆమె డాక్టరేట్ సాధించి, యూనివర్సిటీ 60వ స్నాతకోత్సవంలో కర్ణాటక గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్నారు. పేదరికం, సౌకర్యాల లేమి ఆమెను ఆపలేదు. తల్లిదండ్రుల చెమట చుక్కలు ఆమెను ఉన్నత శిఖరాలకు చేర్చాయి. ఈ విజయం లక్ష్మీ ప్రసన్న సాధించినది మాత్రమే కాదు, కష్టపడి చదివించుకున్న తల్లిదండ్రుల అలుపెరుగని పోరాట ఫలితం. భవిష్యత్తులో రైతులకు మేలు చేసే మరిన్ని పరిశోధనలు చేయాలని ఆమెను ఆకాంక్షిద్దాం.గంగారం మండల కేంద్రానికి చెందిన ఆమె భర్త మోల్కం రాకేష్, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## పీవీ విజ్ఞాన కేంద్రం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**భీమదేవరపల్లి: మే 26 (ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం మాజీ ప్రధానమంత్రి దివంగత పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పీవీ స్ఫూర్తి వనంలోని ఫోటో గ్యాలరీ, సైన్స్ మ్యూజియం, సమావేశ మందిరాన్ని సందర్శించిన కలెక్టర్, అసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పర్యాటక శాఖ, కుడా అధికారులకు సూచించారు. తాగునీటి పైపులైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 28 నాటికి అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అనంతరం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగృహంలో ఏర్పాటు



చేస్తున్న ఫోటో మ్యూజియాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పీవీ నరసింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో దిగిన అరుదైన ఫోటోలను కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. వివిధ సందర్భాల్లో దిగిన ఫోటోల ప్రాముఖ్యతను పీవీ కుటుంబ సభ్యులు పీవీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, పీవీ మదన్ మోహన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా వివిధ దేశాల నుంచి పీవీ నరసింహారావుకు లభించిన పురస్కారాలు, ఆయన రచించిన పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వంగర గ్రామ సర్పంచ్ సృజన ,జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, భీమదేవరపల్లి తహసీల్దార్ రాజేష్, పర్యాటక శాఖ డీఈ ధనరాజ్, ఏఈ కీర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న వివోఏల సమ్మె



**గూడూరు, మే 26, ప్రభాతవార్త**

తమ సమస్యల పరిష్కారం కోసం ఐకెపి విఓఏలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె లో భాగంగా గూడూరు మండలంలో వివోఏలు కొనసాగిస్తున్న సమ్మె మంగళవారం నాటికి 5వ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివోఏలు బైఠాయిస్తూ తమ నిరసన తెలియజేస్తున్నారు. వివోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, సామాజిక ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ట్యాబులు అందజేయాలని, జీవో నెంబర్ 58ని సవరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఈ సందర్భంగా గూడూరు మండల వివోఏల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు

## కమలాపూర్‌లో దగ్ధమైన తాటివనం పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్

**కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్:**

మల్కాజ్‌గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో పర్యటించారు. ఇటీవల మండల కేంద్రంలో అగ్ని ప్రమాదానికి గురై కాలి బూడిదైన సుమారు 200 తాటి చెట్లను ఆయన పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఈటల, అపరిచిత వ్యక్తులు వరి కొయ్యలను తగలబెట్టడంతో ఈదురుగాలులకు మంటలు వ్యాపించి తాటివనం పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఈ ప్రమాదంతో గౌడన్నలకు జీవనాధారం పోయింది. వందలాది కుటుంబాల ఉపాధి ఒక్కసారిగా గల్లంతైంది".. అని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత గౌడ కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. "రైతు గోస బీజేపీ భరోసా" యాత్ర ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని ఈటల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. "ప్రజా సమస్యలను గాలికొదిలేసి పనికిరాని



అంశాలపై మంత్రులు బిజీగా ఉండడం హాస్యాస్పదం. మేము యాత్ర మొదలుపెట్టిన వెంటనే హడావుడిగా రైతులకు సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటు" అని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్ని విధాలా సహకరిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ధాన్యం, మక్కల కొనుగోళ్లలో పూర్తిగా విఫలమైందని ఈటల ఎద్దేవా చేశారు. తాటి చెట్లు దగ్ధమైన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమలాపూర్ మండలంలో ఇటీవల మరణించిన వాళ్ళ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాదిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల పూర్వ విద్యార్థికి డాక్టరేట్

**కొత్తగూడ మే 26 ప్రభాతవార్త :**



మండలం సాదిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల (199495 బ్యాచ్) పూర్వ విద్యార్థి, నేటి ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోడా వీరు భాయ్ చరిత్ర విభాగంలో డాక్టరేట్ సాధించారు.హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ట్రైబల్ క్యూస్షన్స్ ఇన్ తెలంగాణ 19561996 అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను పి.హెచ్.డి పట్టా లభించింది. మెదక్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న వీరు భాయ్, పట్టుదలతో అనేక పోటీ పరీక్షల్లో నెగ్గి, పీహెచ్‌డీ ప్రవేశాల్లో మొదటి ర్యాంకు సాధించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ఆయన సాధించిన ఈ విజయం పట్ల 199495 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, మిత్రులు కొండ రమేష్, ఫుల్సం.సాంబయ్య, హాలో భూక్య వెంకన్న, బి.సోమల, జి వాలు, పి జీవ.హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు

# కాజీపేట సీఐ ని కలిసిన ముదిరాజ్ సంఘం

**కాజీపేట్ మండల్ మే26(ప్రభాతవార్త)**

కాజీపేట పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జక్కుల.శ్యాంసుందర్ ను మంగళవారం పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాద పూర్వక కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి బిడ్డ కాజీపేట సీఐగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.జాతి సమస్యలను,విన్నవించి,అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.చట్టానికి అందరూ లోబడి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దువ్వ.కనకరాజు,సంచు అశోక్,దత్తు,నరేష్,దువ్వ.రాజశేఖర్. హనుమం తు,నూనె.శీను.నర్రా భాస్కర్.ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు



# కాళేశ్వరంలో కరువైన సరస్వతి అంత్య పుష్కరాల ప్రచారం

**సోషల్ మీడియాకే పరిమితమైన దేవాదాయశాఖ అధికారులు**

**పల్లెలకు చేరని సమాచారం..తగ్గిన భక్తుల రద్దీ...!**

**ఎక్కడ కానరాని వాల్ పోస్టర్స్**

**ప్రెస్ మీట్ రివ్యూలతో సరి పెట్టిన యంత్రాంగం**

మహాదేవపూర్, మే 27, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షిణ కాశీగా త్రివేణి సంగమ క్షేత్రంగా విరాజిల్లుతుంది. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలు, దేవదాయ శాఖ అధికారుల ప్రచార లోపానికి అద్దం పడుతున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన ఈ ఆధ్యాత్మిక వేడుకల సమాచారం క్షేత్రస్థాయిలోకి వెళ్లకపోవడంతో భక్తుల రాక గణనీయంగా తగ్గింది.

**నాడు నేడు...** గతంలో పండుగలు, పుష్కరాలు వస్తున్నాయంటే కాళేశ్వరంతో పాటు పరిసర ప్రాంతాలు వాల్ పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలతో పండగ వాతావరణాన్ని తలపించేవి. ప్రస్తుత సరస్వతి అంత్య పుష్కరాలకు అలాంటి ముందస్తు హడావుడి ఎక్కడా కనిపించక పోవడంతో పుష్కర వీధులు



వెలవెలబోతున్నాయి. సోషల్ మీడియాకే పరిమితమైన దేవదాయ శాఖ యంత్రాంగం, గ్రామీణ భక్తులకు సరస్వతి అంత్యపుష్కరాల సమాచారాన్ని చేరవేయడంలో విఫలమైందని వాదనలు వినిపిస్తున్నాయి. ఎండోమెంట్ అధికారులు అంత్య పుష్కరాల ప్రచారాన్ని కేవలం వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికలకే పరిమితం చేశారు. ఆధునిక సాంకేతికతను వాడుకోవడం మంచి పరిమాణమే అయినా, అది స్మార్ట్‌ఫోన్లు వాడే యువతకు మాత్రమే చేరుతుందనడంలో ఎలాంటి అతియో శక్తి లేదు,గతంలో మహా శివరాత్రి జాతర, సరస్వతీ పుష్కరాలు, ప్రాణహిత పుష్కరాలు, మహా కుంభాభిషేకం వంటి కార్యక్రమాలకు గ్రామగ్రామాన వాల్ పోస్టర్లు దేవస్థానం అధికారులు వేయించేవారు, కరపత్రాలు పంచేవారు. అందువల్ల చదువురాని వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వాల్ పోస్టర్లను చూసి తేదీలు, ప్రాముఖ్యత గురించి తెలుసుకుని గుంపులు గుంపులుగా తరలివచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో అసలు పుష్కరాలు జరుగుతున్నాయనే విషయమే చాలా మంది గ్రామీణులకు తెలియడం లేదు. గోడల మీద వాల్ పోస్టర్లు ఉంటే చూసి ముచ్చటపడి, ఎప్పుడు వెళ్లాలో ముహూర్తం చూసుకునేవారు. ఇప్పుడు ట్రెండ్ మారింది, సెల్‌ఫోన్లలో సమాచరం చేరావేస్తే వృద్ధులకు ఎలా అందుతుందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించడానికి సుముఖంగా లేరని సమాచారం.

**బోసిపోయిన క్షేత్రం.. అధికారుల వైఫల్యం...**

సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణలో దేవదాయ శాఖ అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొక్కుబడి పద్ధతిలోనే ఏర్పాట్లు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారే తప్ప, భక్తులను ఆకర్షించేలా క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాలు చేపట్టలేదు. ఈ ప్రచార లోపం స్పష్టంగా భక్తుల సంఖ్యపై ప్రభావం చూపింది. పవిత్ర సంగమ తీరంలో అంత్య పుష్కరాల పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తుల రద్దీ ఆశించిన స్థాయిలో లేకపోవడానికి అధికారుల అలసత్వమే కారణమని స్థానికులు మండిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి డిజిటల్ ప్రచారం యువతను ఆకట్టుకోవడానికి ఉపయోగపడేలా , సాంప్రదాయ పద్ధతులైన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, మైకుల ద్వారా ప్రచారం చేయడం భక్తి క్షేత్రాలకు ఎంతో అవసరం. ఎండోమెంట్ ఉన్నతాధికారులు స్పందించి రాబోయే గోదావరి పుష్కర రోజులకైనా స్థానిక గ్రామాల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి భక్తులకు సమాచారం అందేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తహసీల్దార్లు ప్రత్యేక అధికారులుగా ధాన్య సేకరణ పర్యవేక్షించాలి**

**ఈ నెల చివరికల్లా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తహసీల్దార్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ఏ.పి.ఎం లు, పిఏసిఎస్ సి.ఈ.ఓ లతో ధాన్యం కొనుగోళ్ల పై



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ధాన్యం కొనుగోళ్ల జాప్యం లేకుండా జరిగేందుకు తహసీల్దార్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మనజిల్లాలో పంటల కోతలు లేటుగా జరుగుతాయని కాబట్టి ఈ నెల చివరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేలా చూడాలని స్పష్టంచేశారు. లారీల కొరత ఉన్న చోట ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు. స్వచ్ఛందంగా ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యం మిల్లులకు తరలిస్తే ట్రాక్టర్ ఛార్జీలు చెల్లిస్తామని తెలిపారు. గోదాముల కొరత లేకుండా ఉండేందుకు పత్తి మిల్లులను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ.పి.ఎం లు, పిఏసిఎస్ సిఈఓ లు ట్యాబ్ ఎంట్రి త్వరిత గతిన పూర్తి చేసి గోదాములకు ,మిల్లులకు తరలించాలని సూచించారు. తహసిల్దార్లు ప్రతి మిల్లు దగ్గర రెవెన్యూ సిబ్బందిని నియమించి పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని కాంటా వేసి గన్ని సంచులలో నింపి టార్పాలిన్లను కప్పి ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి కొనుగోళ్ల నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా చూడాలని గన్ని సంచుల కొరత, టార్పాలిన్ ల కొరత ఉంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిఆర్డీఓ బాల కృష్ణ, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను కాల్చవద్దు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ విజ్ఞప్తి**

మహాదేవపూర్, మే 26, ప్రభాతవార్త

రైతులు తమ పంట పొలాల్లోని అవశేషాలను కాల్చవద్దని, దీనివల్ల భారీ అగ్నిప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హెచ్చరించారు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా, సమీపంలోని ఇతర పంటలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు కాలిపోతాయని, ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహాదేవపూర్ మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మంగళవారం పంట పొలాల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీస్ అధికారులు అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం అందించి, వారితో కలిసి రంగంలోకి దిగారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి మంటలను పూర్తిగా అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పంట వ్యర్థాలను తగలబెట్టే అలవాటును మానుకుని, భూమిలో కలియదున్నడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలన్నారు. వేసవి కాలంలో చిన్న నిప్పురవ్వ అయినా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది కాబట్టి రైతులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగినట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా అగ్నిమాపక సిబ్బందికి గానీ సమాచారం అందించి ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించాలని ఎస్పీ కోరారు.

# కాళేశ్వరాలయంలో జిల్లా కలెక్టర్ ల ప్రత్యేక పూజలు

**ఆలయ అధికారుల పూర్ణకుంభ స్వాగతం..**

**స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అర్చనలు, పూజలు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాల వితరన**

మహాదేవపూర్, మే 26, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ప్రత్యేక పూజలను కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు నిర్వహించారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు రాహుల్ శర్మ, బొర్కడే హేమంత్ సహదేవరావు, కుమార్ దీపక్, సత్య ప్రసాద్‌తో పాటు నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు బుజంగరావు, వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో మహేష్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆశీర్వాదం అందించగా, ఈవో మహేష్ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు.

# కాళేశ్వరంలో ఐదు జిల్లాల కలెక్టర్ల సందర్శన

మహాదేవపూర్, మే 26, ప్రభాతవార్త

కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన శిలా సంపద మ్యూజియంను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల కలెక్టర్లు బొర్కడే హేమంత్ సహదేవరావు, కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష, సత్య ప్రసాద్ సందర్శించారు. మ్యూజియంలో భద్రపరచిన అద్భుతమైన శిలా సంపదను వారు ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి మ్యూజియంలో ఉన్న ప్రతి శిలా విగ్రహం యొక్క చారిత్రక ప్రాధాన్యత, శిల్పకళా విశిష్టతను వివరించారు. మ్యూజియం ద్వారా చారిత్రక, సాంస్కృతిక మరియు పర్యాటక విలువలను సమర్థవంతంగా ప్రజలకు పరిచయం చేస్తున్న తీరు ప్రశంసనీయమని కలెక్టర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ శిలా సంపదను రక్షించేందుకు తీసుకున్న చర్యలు, మ్యూజియం ఏర్పాటు చేసి భద్రపరచడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతకు ఇది విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రంగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. మ్యూజియం నిర్వహణలో నాణ్యత, శుభ్రత మరియు సందర్శకులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మ్యూజియంలను మరింత అభివృద్ధి చేస్తే పర్యాటక రంగానికి మంచి ప్రోత్సాహం లభిస్తుందని సూచించారు. అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను కలెక్టర్ల బృందం సభ్యులు పరిశీలించారు. కాళేశ్వరం లో సరస్వతి అంత్య పుష్కరాలలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీ పుష్కర ఘాట్ కు చేరుకొని గోదావరి నది లో చేసిన ఏర్పాట్లు భక్తులు వేసవి నుండి ఉపశమనానికి ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్స్ ద్వారా నీటి జల్లులు కురిసే విధానాన్ని పరిశీలించి ఘాట్ లో ఏర్పాటు చేసిన స్టోన్ క్లోడింగ్ పరిశీలించారు. అనంతరం దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఈఓ కలెక్టర్లకు శేషావస్త్రాలు అందించి వేదాశీర్వవచనాలు అందించారు. అక్కడి నుంచి సరస్వతి ఘాట్ కు చేరుకొని సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. నిర్మల్, నిజామాబాద్ అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, బుజంగరావు, విజయలక్ష్మి, తదితరులు



## పార్థివ దేహానికి నివాళులర్పించిన అరూరి రమేష్

కాజీపేట మండలం మే26(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పైడిపాల రవీందర్ తల్లి లక్ష్మి మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి.రమేష్

## ఆర్టీసీ రిటైర్డ్ ఈడి సత్యనారాయణ మృతి ప్రగాఢ సానుభూతి తెలిపిన వరంగల్ రీజియన్ అధికారులు కార్మిక సంఘ నాయకులు

మే 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర ఉద్యోగుల ఘర్షణలో గాయపడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆర్టీసీ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గరిమెళ్ళ సత్యనారాయణ మంగళవారం వారి స్వగృహంలో మరణించారు. వీరు వరంగల్ 2 డిపో ఏర్పాటు అయిన తర్వాత వరంగల్ 2 డిపో కి మొదటి డిపో మేనేజర్ గా 1987లో పని చేశారు ఆ తదనంతరం 2006 నుండి 2008 వరకు వరంగల్ రీజినల్ మేనేజర్ గా పని చేశారు 2015లో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( మెకానికల్ ) పి మహేష్ లతోపాటు రీజియన్ లోని తొమ్మిది డిపోల మేనేజర్లు సూపర్వైజర్లు, ఎడీసిలు వారికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారు డిఎం గా, ఆర్ ఎం గా, ఈ డి గా ఉన్న కాలంలో సంస్థ ఉద్యోగులతో మంచి సంబంధాలు పెట్టుకుని ఆర్టీసీని లాభాల బాటలో నడిపిస్తూ అనేకమందికి అప్రీల్లలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వారి సేవలను వరంగల్ రీజన్ కార్మికులు మర్చిపోరని వివిధ సంఘాల కార్మిక నాయకులు సిహెచ్ జితేందర్ రెడ్డి, ఎస్ కె వై పాషా, ఆర్ వి గోపాల్, ఎం ఎస్ రావు, ఎం. శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి అన్నారు. ఈ సందర్భంగా వారికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## జీలుగా జనుము విత్తనాలు పంపిణీ

కాజీపేట మండలం మే26(ప్రభాతవార్త)

కాజీపేట మండలంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కడిపికొండలో పచ్చిరొట్ట,విత్తనాలైన,జీలుగా,జనుము 50 శాతం సబ్సిడీ అందుబాటులో ఉన్నాయి కావాల్సిన రైతులు భూమి పట్టాదారు పాసుబుక్,ఆధార్ కార్డు తీసుకుని వచ్చి తీసుకువెళ్లగలరు. కాజీపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏం.సంతోష్ తెలిపారు.

## అక్రమ లే అవుట్ అడ్డుకోవాలి

కౌన్సిలర్ అశోక్ నాయక్

మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త :



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో పంట కాల్వలు పూడ్చి ఏర్పాటు చేస్తున్న అక్రమ లే అవుట్ ని మున్సిపల్ అధికారులు అడ్డుకోవాలని స్థానిక వార్డు కౌన్సిలర్ ఆదోతు అశోక్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం లో ఆయన ఈ అంశాన్ని లేవనేత్తారు. నిబంధనలు పాటించ కుండా ఏర్పాటు చేస్తున్న శ్రీ సార్క్ ప్రాజెక్టు హౌసింగ్ అండ్ అదర్స్ లేఅవుట్ నిలిపివేయాలని కౌన్సిల్లో తీర్మానం చేయాలని కోరారు. రైతుల పంట పొలాలకు నీళ్లు వెళ్లే కాలువలు పూడ్చడం ద్వారా కింది పొలాల రైతులకు అందదన్నారు. అదేవిదంగా లే అవుట్ భూమి అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని వెంచర్ యాజమాన్యం ఆక్రమించుకొన్నట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని ఇప్పటికే కలెక్టర్, ఆర్డిఓ లకి ఫిర్యాదు చేసినట్లు అశోక్ నాయక్ పేర్కొన్నారు

# దళితవాడల్లో దగా..

## నీరుకుళ్ళ లో నాసిరకం సీసీ రోడ్లు..
## పది రోజుల్లోనే పగుళ్లు.
## . నాణ్యతపై స్థానికుల ఆగ్రహం

ఆత్మకూరు ప్రభాత వార్త, మే 26



మండలంలోని నీరుకుల్ల గ్రామంలో నాసిరకం సిసి రోడ్లు వేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎస్సీ సబ్ప్లాన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనుల నాణ్యతపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో నిర్మించిన సీసీ రోడ్లు పూర్తై పది రోజులు కూడా గడవక ముందే పగుళ్లు రావడంతో పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దళితుల అభ్యున్నతి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన పనుల్లోనే నిర్లక్ష్యం చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు పనులు నాసిరకంగా నిర్వహించారని విమర్శిస్తున్నారు. అంతేకాకుండా సీసీ రోడ్ల ఇరువైపులా వేయాల్సిన మట్టిని కూడా వేయకపోవడంతో రోడ్ల అంచులు బలహీనంగా మారాయని, దీంతో రోడ్లు త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన ఎస్సీ సబ్ప్లాన్ నిధులతో చేపట్టిన పనుల్లోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని ఆరోపిస్తున్నారు. "పది రోజుల్లోనే రోడ్లకు పగుళ్లు వస్తే ఇవి ఎంతకాలం నిలుస్తాయి?" అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. పనుల నాణ్యతపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నాసిరకంగా నిర్మించిన రోడ్లను పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సింహాద్రి అప్పన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో బీర్ల అయిలయ్య , దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వారికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సింహాచలం దేవస్థానం చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను వారికి వివరించారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని బీర్ల అయిలయ్య ,అనిత దంపతులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన ప్రజాసేవకు మరింత ప్రేరణనిస్తుందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి బిఆర్ఎస్ ఆర్థిక సహాయం

ఆత్మకూరు ఎం మే 26 ప్రభాత వార్త,



ఆత్మకూరు ఎం మండలంలో కూరెళ్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎరుకల బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శిస్తూ మాజీ సర్పంచ్ భాష అయిన ఉప్పలయ్య టిఆర్ఎస్ నాయకులు బచ్చు రాధా కిషన్ 5000 ఉప్పలయ్య 5000 ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ ,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ ,కార్యదర్శి గడ్డం అశోక్ ,వార్డు మెంబర్లు కె మహేష్ ,వడ్డకొండ ధనలక్ష్మి, ఉప్పల నరసింహ, మోతె యాదగిరి రెడ్డి, బి భాష గౌడ్, నార్కట్పల్లి మచ్చగిరి ,ఉప్పల నవీన్ ,ఎరుకల సోమయ్య ఎరుకల రవి ,ఎరుకల పావయ్య ,తుక్కాపూర్ ఉపసర్పంచ్ బాల నరసయ్య, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మత్స్యగిరి ,ఎరకల లక్ష్మి, ఎరుకల రాజు ,తదితరులు పాల్గొన్నారు

## పల్లెర్లలో నిరుపేద కుటుంబానికి స్నేహితులు 11వేల ఆర్థిక సహాయం

ఆత్మకూరు ఎం మే 26 ప్రభాతవార్త



ఆత్మకూరు ఎం మండలంలో పల్లెర్ల గ్రామానికి చెందిన రాజిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పేద కుటుంబానికి మృతి చెందిన కుటుంబంలో కుమార్తె కు చెందిన పదవ తరగతి విద్యార్థులు 11,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆపద ఉన్నవారికి 2022.. 23 బ్యాచ్ స్నేహితులు ఎవరికీ ఏమైనా ముందుండి పని చేస్తామని వారికి తోచిన సహాయం చేస్తామని అన్నారు. అన్ని విధాలుగా బ్యాచ్ అండగా ఉండి పని చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ శివ సాయి గౌడ్, పాష, హరికృష్ణ సాయికుమార్ ఆఫీస్ ,చరణ్ కార్తీక్, శివమణి, మనోజ్, సాయిరాం, మధు ,ప్రశాంత్, సాయి కిరణ్ ,రజిని, శివాని, కావ్య, లిఖిత, వైష్ణవి ,మాధవి, మానస ప్రణతి ,సౌమ్య ,తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు. జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.